శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, మంత్రిగారి సబ్జెక్టు, NRI. మీరు ఉద్యమంలో ఉన్నప్పుడు దుబాయికి, గల్ఫ్ దేశాలకు పోయి, అక్కడ మన తెలంగాణ బిడ్డలు ఇబ్బందిలో ఉంటే తీసుకువద్దామని, అప్పుడు మీరు అధికారంలో లేకున్నా, సిన్సియర్‌గా ప్రయత్నం చేసినారు. ప్రభుత్వానికి మంచి సలహాలు కూడా ఇచ్చినారు. NRI మినిస్టర్‌గా మేము కూడా ప్రయత్నం చేసినాము. చాలా మటుకు సాధించుకున్నాము. కాని, ఈ బడ్జెటులో కేటాయింపులు లేవు. అప్రొప్రియేషన్‌లో చూస్తామని మీరు హామీ ఇచ్చినారు. కాని ఈ బడ్జెటులో అది కనబడలేదు. మరి ఫైనాన్స్ సెక్రటరీ గారు కూడా ఇక్కడనే ఉన్నారు. మీరు కూడా తెలంగాణ బిడ్డనే కాబట్టి, బడ్జెటులో ఉన్నదో, లేదో కొంచెం confusion ఉంది. అది మీ స్పీచ్ లో కొంచెం క్లారిటి ఇవ్వండి. తరువాత NAC Centre. నిన్న నేను అడిగాను. దానికి in-chargeగా R&B Chief Engineer గారున్నారు. National Academy for Construction ద్వారా మనము Skill develop చేస్తున్నాము.

دو، تین، چار مہینے کے کورس میں Plumber, Fitter, Rod/Glass Cutter میں ایسے چھوٹے چھوٹے پیشے سیکھ کر اور باہر جا کر اپنے پیروں پر زندگی گزار رہے ہیں، مگر ان دونوں حکومت کے بیچ میں problem کیا ہے، نہیں معلوم۔ آپ فوری sort out کر کے NAC Center کو پھر سے restore کرو اور زیادہ سینٹر کھول کر ہمارے تلنگانہ کے بچوں کو employment دو، کیونکہ حکومت سب کچھ نہیں دے سکتی، یہ indirect employment دینے کا راستہ ہے، اس کو ہم آگے بڑھانے کے لئے کہتے ہیں۔ کلیان لکشمی اور شادی مبارک، اس میں ایس سی، ایس ٹی اور مسلمانوں کے لئے ہے، backward classes کے لئے نہیں ہے۔ بی سیز کی شادیوں کے لئے بھی کلیان لکشمی کو شامل کیجئے۔ آپ نے اس میں تھوڑے سے مراعات دئے ہیں، اور بھی کچھ نکالئے، یہ کوئی نئی چیز نہیں ہے۔ ہم پچیس ہزار دے رہے تھے، آپ 51,000 دے رہے ہیں، لیکن اس کو۔۔۔

جناب محمد محمود علی (Janab Md.Mahmood Ali): دیکھئے آپ تین چار سو سے زیادہ شادیاں نہیں کئے۔ اس مرتبہ اب تک ہم نے 6,000 applications لئے اور 4,700 شادیاں ہو چکی ہیں۔ اس پر بھی criticize کئے اور چشمہ بھی criticize کا لگائے تو ہر چیز صبح سے شام تک criticize ہی نظر آتے، اچھے کام کر رہے ہیں، ان کو بھی دیکھو۔ آدھا گھنٹہ بھاشن دئے، مگر ٹی آر ایس والے کبھی ایک بھی اچھا کام کئے بولے؟ نو مہینے ہم نے اتنے اچھے فیصلے کئے، صاحب، کبھی انہوں نے ایسا کہا کیا؟

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): صاحب، ہمارے ڈپٹی سی ایم صاحب نے اسی ہاؤز میں کہا تھا کہ ہم 40,000 شادیاں کریں گے۔ چیرمین صاحب! میں آپ کے اوپر notice دینے والا ہوں۔ 40,000 سے پھر 20,000 کو آئے، اور اب آئے 2,000 کو۔ کیا بول رہے ہیں، یہ ہاؤز ہے، اسمبلی ہے، کونسل ہے۔ یہ بات کرنے کے لئے پبلک پلیٹ فارم نہیں ہے، Public Debate نہیں ہے۔

ఆయన మధ్యలో అడ్డు వస్తే నేనేం చెయ్యాలి అధ్యక్షా? ఇది పబ్లిక్ డిబేట్ కాదు. నేను అన్నానా? ఆఇలను కూడా include చెయ్యమంటున్నా కాని నేను ఎక్కడ పొరపాటు మాట్లాడాను?

میں نے کہا کہ backward class والوں کو بھی اس اسکیم میں شامل کرو۔ آپ کو سمجھ میں نہیں آیا تو میں کیا کروں؟

అయిపోయింది సార్. ఇంతసేపు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ, ఈ అప్రొప్రియేషన్ బిల్లుకు మద్దతు తెలియచేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, నాకేమీ ఇబ్బంది లేదు. Appropriation Bill పాస్ చేస్తానంటే ఐదు నిముషాల్లో క్లోజ్ చేస్తా. గౌరవ సభ్యులు 19 మంది మాట్లాడినారు. అందులో 30,40 సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్నవాళ్లు, పరిపాలన అనుభవం ఉన్నటువంటి పెద్దలు అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు కాబట్టి, తప్పకుండా ఉన్నంతలో కొంత వారు లేవనెత్తినటువంటి, న్యాయపరమైనటువంటి, ప్రజల అంశాలకు కాస్తో,కూస్తో స్పందించవలసిన అవసరం ఉంది కాబట్టి, ప్రభుత్వ కర్తవ్యంగా నేను భావిస్తున్నాను. ఈ చర్చలో పాల్గొన్న గౌరవనీయులు మన LOP గారు, శ్రీ డి. శ్రీనివాస్‌గారు, పెద్దలు తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ నర్సారెడ్డిగారు, సర్వశ్రీ పాతూరి సుధాకర రెడ్డిగారు, జనార్ధన రెడ్డిగారు, నాగేశ్వర్‌గారు, పొంగులేటి సుధాకరరెడ్డిగారు, భాను ప్రసాదరావుగారు, యాదవరెడ్డి గారు, పోట్ల నాగేశ్వరరావు గారు, బోడకుంటి వెంకటేశ్వర్లు గారు, దిలీప్ గారు, రిజ్వీ గారు, రాజలింగం గారు, పీర్ షబ్బీర్ అహమ్మద్ గారు, కర్నె ప్రభాకర్ గారు, రాములు నాయక్ గారు, రాజేశ్వర రావుగారు, వెంకట్రావు గారు మరియు షబ్బీర్ అలీ గారు మాట్లాడినారు. నిన్ననే శాసన సభలో కూడా తెలంగాణ రాష్ట్రంలో ఇరవై సంవత్సరాల తరువాత గొప్పగా చర్చలు జరిగిన సందర్భం చూడలేదని చెప్పి, ప్రతిపక్ష పార్టీల నాయకులు వెలిబుచ్చిన అభిప్రాయం. ఈ సభలో కూడా గొప్పగా, అందరి ఆలోచనల మేరకు , అందరి సూచనలు, సలహాల మేరకు ఈ సభ కూడా చాలా గొప్పగా నిర్వహించుకున్నట్లుగా నేను భావిస్తున్నాను. ఉద్యమ సందర్భంలో వీరికి సభ నిర్వహించుకునే తెలివి ఉండదనే మాటలు వినిపించాయి. వీళ్లది రాజకీయ పరిపక్వత లేనటువంటి సమాజం అని వ్యంగ్యంగా మాట్లాడారు. కాని తొమ్మిది నెలల కాలంలో కొన్నికొన్ని గొప్ప విషయాలు సాధించడమే కాకుండా, ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టి చేయడంలో తెలంగాణ చట్టసభలు గొప్ప పాత్రను నిర్వహించాయని నేను భావిస్తా ఉన్నాను అధ్యక్షా.

అయితే అధ్యక్షా, ఇదే సమయంలో కొన్ని విమర్శలు కూడా ఎదురయ్యాయి. మీ బడ్జెటులోనే విశ్వసనీయత లేదు, మీ లెక్కలలో వాస్తవికత లేదు అనేటటువంటి ప్రశ్నను సంధించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఈ సభలో కుండ బద్దలు కొట్టినట్లుగా మొత్తం విషయాలు చెప్పడం జరిగింది. మరల అదే ప్రశ్నను శ్రీ షబ్బీర్ అలీ గారు చివరగా లేవనెత్తారు. అసలు మీ బడ్జెటు ఎంత, ఎంత ఖర్చు పెట్టారు, ఎంత ఆదాయం వచ్చింది అనేటటువంటి విషయాలు లేవనెత్తారు. తమరికి తెలుసు, అనేక సంవత్సరాలుగా మంత్రిగా పనిచేసారు, అలాగే గౌరవనీయులు LOP గారు కూడా మంత్రిగా పనిచేసారు. బడ్జెటు అనేది గతాన్ని తర్కించుకొని, గత ఆదాయ,వ్యయాలను బేరీజు వేసుకుని మాత్రమే మనం బడ్జెటు రూపకల్పన చేస్తాము తప్ప, దానికంటే భిన్నమైన పద్ధతి ప్రపంచంలో గాని, దేశంలో గాని, ఏ రాష్ట్రంలో గాని, ఎక్కడా లేని సత్యం మీకు తెలుసు అధ్యక్షా. ఇక్కడ మరింత విశేషమైన అంశం ఏమిటంటే తెలంగాణ రాష్ట్రానికి గతం లేదు. తెలంగాణ రాష్ట్రానికి గత ఆదాయం గాని, వ్యయంగాని లేదు. ఏమి వేసుకోవాలి అధ్యక్షా?గత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్ననాడు తెలంగాణకి ఎంత ఆదాయం వచ్చిందో ఉజ్జాయింపుగా , అలాగే తెలంగాణ పది జిల్లాలకు ఎంత ఖర్చుపెట్టారో అది కూడా ఉజ్జాయింపుగా వేసుకోవడం తప్ప, నిర్ధారించుకుని రాసుకోవడం తప్ప, అంతకంటే మనకు వేరే పద్ధతి లేదు. మీరున్నా, మేమున్నా, ఇంకా ఆర్థికపరమైన నిపుణులు ఎంతమంది ఉన్నా, జరిగే ప్రక్రియ, చేసే పని ఇది మాత్రమే తప్ప, ఇంతకంటే భిన్నంగా ఉంటుందని నేను అనుకోను. అందులో ప్రధానంగా కేంద్రంలో కూడా మనతోపాటుగానే ఎన్నికలు జరిగి, ప్రభుత్వం మారింది. అక్కడ పది సంవత్సరాలు మీ గవర్నమెంటే ఉంది. కాబట్టి ఆ నాడు కేంద్ర ప్రభుత్వం ఏ అంచనాలనైతే రాష్ట్రాలకి ఇస్తామని రాసుకున్నారో అదే అంచనాల మీద, అంటే రాష్ట్ర విభజన చేస్తున్నప్పుడు ఆ విభజన చట్టంలో ఏ హామీలైతే ఇచ్చారో, దానికి అనుగుణంగా మనం బడ్జెటు రూపకల్పన చేసుకున్నాము అధ్యక్షా. దాంట్లో 31,473కోట్ల రూపాయలు వస్తాయని చెప్పి రాసుకున్న మాట వాస్తవం. కాని వచ్చింది మాత్రం కేవలం 14,002కోట్ల రూపాయలు మాత్రమే. అంటే దాదాపు 17,461కోట్ల రూపాయలు రాని మాట మాత్రం వాస్తవం. అందులో ప్రధానంగా ఫిబ్రవరి మాసాంతంలో కేంద్రప్రభుత్వం మా ఆర్థిక పరిస్థితి మంచిగా లేదు, మేము ఏదైతే ఇస్తామని చెప్పామో, అవన్నీ ఇవ్వలేకపోతున్నామని చెప్పి, వాళ్లు మనకు సమాచారం ఇచ్చారు. దానికి ప్రత్యక్ష నిదర్శనమే మీరు చూస్తున్న ఈ బడ్జెటు.

గత ఏడాది కేంద్ర ప్రభుత్వ ప్లాన్ బడ్జెట్ సైజ్ రూ.5,75,000 కోట్లు ఉంటే, ఈ సంవత్సరం ప్రవేశపెట్టబడిన ప్లాన్ బడ్జెట్ రూ.4,65,000 కోట్ల రూపాయలు మాత్రమే. అంటే రూ.1,10,000కోట్ల రూపాయలు తగ్గించుకున్నారు. తమరికి తెలుసు అధ్యక్షా, ఏ రాష్ట్రప్రభుత్వమైనా, ఏ కేంద్రప్రభుత్వమైనా, ఎంత లేదన్నా కూడా గతానికంటే ఒక ఐదు శాతమన్నా ఎక్కువ పెట్టుకుంటారు. ఎందుకంటే ఎంత గడ్డు పరిస్థితి ఉన్నా కూడా నార్మల్ గ్రోత్ ఒక ఐదు శాతం ఉండేటటువంటి ఆస్కారం ఉంటుంది కాబట్టి. వాళ్లు ఐదు శాతం పెంచడం కాదు కదా, లక్షా పదివేల కోట్లు తగ్గించుకుని, ఇదిగో మా విధానమే ఇదని చెప్పారు. మన విభజన చట్టంలో 4000 MW విద్యుత్తు NTPC ద్వారా ఇస్తామని చెప్పినటువంటి హామీ కావచ్చు, గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటు గురించి కావచ్చు, ఇలాంటి అనేక విషయాలలో తెలంగాణకిన్యాయం చేయడంతో బాటుగా, Sec.94(2) ప్రకారంగా మనకు కొంత backward region క్రింద గాని, కొత్త రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో ప్రత్యేక నిధులు ఇస్తామని వాళ్లు రాసుకున్నారు కాబట్టి, మనం దాన్ని ఐదువేల కోట్ల రూపాయలని అంచనా వేసుకున్నాము. కొత్త రాష్ట్రం కదా, FRBM క్రింద నాలుగువేల కోట్లు, మనకు రాకుండా పోయాయి. అంతేకాదు అధ్యక్షా. భూములను రెగ్యులరైజ్ చేయడం ద్వారా వచ్చేటటువంటిది కాని, లేదా భూములను అమ్మడం ద్వారా వచ్చేటటువంటి రూ.6,500కోట్లు గాని, రాలేదు. అవన్నీ కలిపితే దాదాపు 33,000కోట్ల రూపాయలు. ఒక లక్షా, ఆరువందల కోట్ల రూపాయల నుంచి, ముప్పై మూడు వేల కోట్ల రూపాయలు గనుక తీసివేస్తే, దాదాపు మనకు 67,000 కోట్లు రావలసి ఉంది. ఈ రోజు మేము గర్వంగా ప్రకటిస్తున్న అంశమేమిటంటే, 65,000కోట్లు ఆదాయం వచ్చింది, అలాగే రూ.65,000 కోట్లు వ్యయం క్రింద చూపించడం జరిగింది. నిన్న ఆ పేపరుని అసెంబ్లీలో సర్క్యులేట్ చేసినాము. మీకు కూడా దానిని అందచేస్తాము. అది కేవలం పది నెలలకు మాత్రమే. అదే మనం పన్నెండు నెలలకు కనుక లెక్కపెడితే, రూ.78,000 కోట్ల నుంచి రూ.80,000 కోట్లకి మనం చేరుకోగలిగాము. అందులో Non-taxable revenues ఏవైతే ఉన్నాయో, 8085 శాతానికి మనం చేరుకోవడం జరిగింది. ఇవ్వాళ రాష్ట్రంలోగాని, కేంద్రంలో గాని, ఎక్కడా కూడా బడ్జెటు పెట్టిన సందర్భంలో Revised Estimates పెట్టినప్పుడు, 80, 85, 90 శాతానికి మాత్రమే reach అవుతాము తప్ప, 100% reach అయిన సందర్భం లేదు. ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రంలోని SOTR గాని, non-taxable revenues గాని, మన అంచనాలు ఏవైతే

ఉన్నాయో, మనము 8085% reach అయినట్లుగా నేను తెలియచేస్తున్నాను. తప్పకుండా ఇది మంచి పరిణామంగా మనం భావించాలని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, గౌరవనీయులు శ్రీ షబ్బీర్ అలీగారు కొన్ని ప్రశ్నలు సంధించారు. నేను అడుగుతున్నా. వారు అనుభవం ఉన్నవారు. అలాంటి వారు ఇలా మాట్లాడితే కొంత ఇబ్బంది అవుతుంది. మీరు గతాన్ని చూసారు, ఇప్పుడు చూసారు. మాట్లాడడం ఏదైనా మాట్లాడవచ్చు, కాని చేయడం ఎంత జటిలమయినదో, ఎంత కష్టమయినదో మీరు అనుభవించిన వాళ్లు కాబట్టి, మీరు ఆ పద్ధతిలో మాట్లాడితే ప్రజలలోకి కొంత రాంగ్ మెస్సేజ్ వెళ్లే ఆస్కారం ఉంటుంది. కాబట్టి మీలాంటి వాళ్లు కొంత ఆచితూచి మాట్లాడమని నేను కోరుకుంటున్నాను అధ్యక్షా.

నేను మొదట్లోనే మనవి చేశాను. 2014 Budget మీద సమాధానం చెప్పినప్పుడు గాని, అప్రాప్రియేషన్ మీద మాట్లాడినప్పుడు గాని, చెప్పడం జరిగింది. ఇవ్వాళ మన అందరి కనీస కర్తవ్యం ఏమిటంటే తెలంగాణ ప్రజలకి విశ్వాసం కలిగించడం. ఇప్పటికే తెలంగాణ సమాజంలో కొంతమంది అనుమానాలు రేకెత్తించిన విషయం మీకు తెలుసు అధ్యక్షా. ఇవ్వాళ రాష్ట్రం ఏర్పడితే చీకటిమయం అవుతుందన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అడుక్కు తింటారని, కుక్కలు చింపిన విస్తరి అవుతుందని, పంట పొలాలకి నీళ్లు రావు అన్నారు. అలాంటి మాటలతో తల్లడిల్లిన తెలంగాణ ప్రజానీకం, నిజమేనా అనేటటువంటి అనుమానం వ్యక్తం చేసినటువంటి సందర్భంలో, మనం రాష్ట్రం తెచ్చుకున్న తరువాత, మళ్లీ ఇవ్వాళ ఆ ఆంధ్రప్రాంత నాయకులు ఏవైతే అనుమానాలు కలిగించారో, ఆంధ్రా మేధావులు మన మెదళ్లలో ఏవైతే విషబీజాలు నాటారో, వాటిని నివృత్తి చేయవలసిన ధర్మం మనపైన ఉంది. కాబట్టి ఇవన్నీ తప్పు అనే రీతిలో మన ఆలోచనలు, మన సలహాలు, సూచనలు ఉండాలి. మన చర్చలు కూడా ఆ ప్రకారం జరగాలి తప్ప, అందుకు భిన్నంగా జరిగితే, మళ్లీ ప్రజలలో అనుమానాలు రేకెత్తే ఆస్కారం ఉంటుంది కాబట్టి, దయచేసి దానికి ఇంకా మనం ఊపిరి పొయ్యొద్దని కోరుతూనే, ఒక విషయాన్ని ఈ సభకు, సభ ద్వారా ప్రజానీకానికి విజ్ఞప్తి చేయదలచుకున్నాను. తెలంగాణ "కిసీ సే కమ్ నహీహై" అనే పద్ధతిలో, ఎవరికంటే కూడా తక్కువైనది కాదు, అవన్నీ కూడా అబద్ధాలు, విషప్రచారాలు మాత్రమే.

తెలంగాణ 29వ రాష్ట్రంగా ఏర్పడి, రేపు దేశంలోనే ఒక గొప్ప రాష్ట్రంగా అవతరించడానికి ఆస్కారమున్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. మనకు నీళ్లకు కొదవ లేదు. గోదావరి నది 79 శాతం తెలంగాణలో ప్రవహిస్తున్నది, కృష్ణా నది 68,69 శాతం తెలంగాణ నుంచి ప్రవహిస్తున్నది. మనసుంటే మార్గముంటుంది. ఇంత పెద్ద టెక్నాలజీ ఉన్నటువంటి ఈ రోజులలో నిజంగా మనకి కేటాయించబడినటువంటి నీళ్లు మనం పూర్తిగా వాడుకున్నట్లయితే ఎంత సస్యశ్యామలమవుతుందో తమరు గమనించాలని కోరుకుంటున్నాను. ఇవ్వాళ కోస్తా ప్రాంతం అభివృద్ధి చెందడానికి ఆస్కారం దేనివల్ల వచ్చింది అధ్యక్షా? నీళ్ల ద్వారానే ఆ అభివృద్ధి సాధ్యపడిందని నేను నమ్ముతాను. ఈ రోజు నీళ్లు పడ్డ పొలానికి, నీరు పారే పొలానికి పది లక్షల రూపాయల ధర ఉంటే, నీరు పడని పొలానికి రెండు లక్షలు, మూడు లక్షలు, నాలుగు లక్షల ధర మనం చూస్తున్నాము. అంటే నీరుంటే ఆ భూమికి ఎంత విలువుంటుంది, నీరుంటే పరిశ్రమలకి ఎంత గొప్పగా ఉంటుంది, నీరుంటే దేనికైనా ఉపయోగపడే ఆస్కారముంటుంది కాబట్టి, మనం తెలంగాణ ఉద్యమం ట్యాగ్ లైన్‌గా మనం పెట్టుకున్నాం. నీళ్లు, నిధులు, నియామకాలు అని.

5.00 సా. పార్టీలు వేరు కావచ్చు, మనం వేరు వేరు పద్ధతులలో పోరాటాలు చేసి ఉండవచ్చు. మీ పాత్ర మీరు, మా పాత్ర మేము పోషించాం. అందరి భావన ఈ మూడు విషయాల మీదే ఉండేది. అందరి ఆలోచన విధానం దీని చుట్టే తిరిగింది. కాబట్టి నేడు మనం పాత విషయాలన్నీ మర్చిపోయి, మనమంతా కలిసి పనిచేసి బంగారు తెలంగాణ నిర్మాణంలో పాలుపంచుకోవాలి. తెలంగాణలో పరిపక్వత చెందిన గొప్ప రాజకీయవ్యవస్థ ఉంది. ఈ వ్యవస్థలో ఉన్న వారికి భేషజాలుగానీ, అంతరాలుగానీ, వైషమ్యాలుగానీ లేవు. బంగారు తెలంగాణ నిర్మాణం చేసే ఆలోచనలో మన సాంప్రదాయాలు, సభలు నడవాలి తప్ప దానికి భిన్నమైన పద్ధతిలో నడిస్తే ఒరిగే లాభం కంటే జరిగే నష్టం ఎక్కువగా ఉంటుంది కాబట్టి దయచేసి ప్రతి ఒక్కరినీ మళ్లీ మళ్లీ చేతులెత్తి నేను కోరుతున్నాను, మనందరి పాత్ర అది కాబట్టి ఆ పద్ధతిలోనే మనం కొనసాగుదామని తమరిద్వారా నేను సభ్యులందరికీ విజ్ఞప్తిచేస్తున్నాను.

అధ్యక్షా, విద్యుత్ విషయంలో డా.నాగేశ్వర్‌గారు కూడా ఒక విషయాన్ని లేవనెత్తారు. ఎప్పుడూ అప్పుతెచ్చి పప్పుకూడు తినవద్దు, దానిలో ఎవరికీ అనుమానం లేదు. డెడ్ ఇన్వెస్ట్‌మెంట్‌తోపాటు అస్సెట్స్ క్రియేషన్ ఇన్వెస్ట్‌మెంట్ కూడా ఉంటుంది. జెన్‌కో ఒక కంపెనీ, ట్రాన్స్‌కో ఒక కంపెనీ, డిస్కమ్‌లు కూడా ఉన్నాయి. గతంలో షబ్బీర్ అలీగారు ఎనర్జీశాఖా మంత్రిగా ఉన్నప్పుడు భూపాలపల్లిలో పెట్టిన పవర్‌ప్లాంటుగానీ, జైపూర్‌లో పెట్టిన పవర్‌ప్లాంటుగానీ ఎక్కడ నుంచి వచ్చాయి? అదే ఆర్.ఈ.సీ., అదే పవర్ కార్పోరేషన్లు 80 నుంచి 90 శాతం లోన్లు ఇచ్చాయి తప్ప ప్రభుత్వం ఏదీ పెట్టుబడి పెట్టలేదు.

ప్రభుత్వ వాటా కేవలం 10 నుంచి 20 శాతం మాత్రమే. అది ఒక ఎస్సెట్స్ క్రియేషన్ కాబట్టి అది ఒక వ్యాపారం మాదిరిగా ఉండే ఆస్కారముంటుంది కాబట్టి తప్పకుండా వారు తెచ్చిన పెట్టుబడులు ఎప్పటికప్పుడు ప్రభుత్వం కట్టుకుంటూ పోతోంది. నేడు జెన్‌కో పెట్టుబడి పెట్టేది కేవలం 6 వేల మెగావాట్ల విద్యుత్‌కి మాత్రమే. వారు పదేపదే సోనియాగాంధీగారి దయవల్ల అని ఏదైతే చెబుతున్నారో, 4 వేల మెగావాట్ల విద్యుత్ కోసం ఎన్.టి.పి.సి. ఖర్చుచేస్తుంది తప్ప తెలంగాణ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెట్టుబడి పెట్టే ఆస్కారం లేదు. నేడు సోలార్ విద్యుత్ విషయంలో కూడా ఇప్పటికే 500 మెగావాట్లు మనకు వచ్చాయి. అవి రేపో, మాపో ఇవ్వబోతున్నాము. సోలార్ విద్యుత్ విషయంలో కూడా 2 వేల మెగావాట్ల విద్యుత్‌కోసం బిడ్లను మనం ఆహ్వానిస్తున్నాము. దాంట్లో కూడా ఒక్కరూపాయి పెట్టుబడి పెట్టవలసిన అవసరం లేదు. జెన్‌కో సంస్థ నేడు ఏదైతే ఉత్పత్తి చేయబోతోందో అది కేవలం 6వేల మెగావాట్ల విద్యుత్ మాత్రమే కాబట్టి రూ.36వేల కోట్లు, నేను మొన్ననే లెక్క చెప్పాను, దానిలో 20 శాతం అనుకున్నా కూడా, దాదాపు రూ.7,200కోట్లవుతుంది. ఆ మొత్తంలో ప్రభుత్వం గతసారి రూ.1000కోట్లు కేటాయించింది. ఈసారి కూడా ప్లాన్‌లో రూ.1000కోట్లు, నాన్‌ప్లాన్ బడ్జెట్‌లో రూ.1000కోట్లు మొత్తం రూ.3వేలకోట్లు కేటాయించడం జరిగింది. భవిష్యత్తులో అవసరమైనప్పుడు తప్పకుండా మిగిలిన రూ.4,200కోట్లు బడ్జెట్‌ను రాబోయే బడ్జెట్‌లో కేటాయించుకుని దానిని గొప్పగా నిర్వహించుకుంటాము. సభ్యులు డా. నాగేశ్వర్‌గారు మాట్లాడుతూ, "ప్రభుత్వం ఇంత అప్పును తీసుకువస్తోంది, అది ప్రజలపై భారంపడే ఆస్కారముందని" ఏదైతే అంటున్నారో, ఆ విషయంలో నిశ్చింతగా ఉండవలసిన అవసరముంది. ఎందుకంటే, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అదేవిధంగా చేస్తుంది కాబట్టి దయచేసి వారిలాంటి మేధావులు అలాంటి గందరగోళ పరిస్థితికి రానవసరంలేదని నేను తమరిద్వారా వారికి మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, మా రామక్రిష్ణారావుగారు ఇక్కడనే ఉంటారు. రాష్ట్రానికి ఎఫ్.ఆర్.బి.ఎం. లిమిట్‌లో లోన్ తీసుకోవడానికి ఆచితూచి ఆలోచించి బ్యాంకుకు వెళ్లినపుడు మాకు వడ్డీరేటు ఒకసారి 8.14 శాతం, మరొకసారి 8.25 శాతం, ఇంకొకసారి 8.5 శాతం వచ్చింది. అంటే, ఆ డిమాండును బట్టి, ఆ సందర్భాన్ని బట్టి, అప్పుడున్న ఆర్థిక అవసరాన్ని బట్టి వడ్డీరేటు వస్తుంది తప్ప మనం సొంతంగా చేసేదేమీ ఉండదు. మనం గుర్తుంచుకోవలసిన మరొక విషయం ఏమిటంటే, స్టేట్ క్రెడిబులిటీని బట్టి కూడా మనకు వడ్డీ ఫిక్స్ అయ్యే ఆస్కారముంది. నేడు తెలంగాణ రాష్ట్రం క్రెడిబులిటీ చాలా గొప్పగా ఉంది. ఎఫ్.ఆర్.బి.ఎం. లిమిట్‌లో జి.ఎస్.డి.పి.లో 25 శాతం లోన్ తెచ్చుకోవడానికి ఆస్కారం ఉంటుంది. మనకు వారసత్వంగా రాష్ట్రం విడిపోయినప్పుడు ఇచ్చినటువంటి అప్పులు ఇంకా పూర్తిగా తీరలేదు. అవి ఇంచుమించు రూ.65 వేలకోట్లు నుంచి రూ. 67 వేలకోట్లు వరకూ ఉండవచ్చని మనం భావిస్తూ ఉన్నాము. మనకు నేడు రూ.1.20 లక్షల కోట్లు నుంచి రూ.1.30లక్షల కోట్ల వరకూ లోన్ తీసుకునే ఎలిజిబులిటీ ఉంది. మార్కెట్‌లో తెలంగాణకు లోన్ వస్తదో, రాదో అని భయపడాల్సిన పనిలేదు. మంచి క్రెడిబిలిటీ ఉన్నటువంటి వ్యాపారస్తులకు ఏవిధంగా అయితే తక్కువ వడ్డీకి అప్పు ఇస్తారో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి కూడా భారతదేశ సాయిలో బ్యాంకుల వద్ద మంచి క్రెడిబులిటీ ఉంది కాబట్టి ఎట్టిపరిస్థితుల్లో ఎక్కువ వడ్డీకి లోన్ తెచ్చుకునే అవసరం లేదని తమరిద్వారా నేను సభ్యులకు మనవిచేస్తున్నాను.

సభ్యులు డా. నాగేశ్వర్‌గారు మరొక అంశాన్ని కూడా లేవనెత్తారు. "వాటర్‌గ్రిడ్ విషయంలో కూడా ప్రజలపై భారం పడుతుందేమో, హడ్కోద్వారా రూ.10వేలకోట్లు, నాబార్డు ద్వారా రూ.3వేల కోట్లు వచ్చాయని అంటున్నారు, డబ్బుకు కొదవలేకపోవచ్చు. నేడున్న ఈ ప్రభుత్వం అప్పుచేసిపోతే భవిష్యత్తులో ఎవరు కడతారు" అనే భావనను ఆయన వ్యక్తంచేయడం జరిగింది. మరొక గొప్ప అంశాన్ని కూడా సభ్యులు లేవనెత్తారు. "ప్రభుత్వం దవఖానాల విషయంలో కొన్ని వేలకోట్ల రూపాయలు ఖర్చుచేయడం జరుగుతోంది, పారిశుధ్యం విషయంలో మంచి జాగ్రత్తలు తీసుకుంటే, ఈ ఖర్చు అవసరంలేదని" వారు చెప్పారు. అవును, నేను ఆ మాటతో ఏకీభవిస్తున్నాను. Prevention is better than cure. Today, most of the diseases are because of contaminated water. మెజారిటీ రోగాలు కలుషిత నీటితో మాత్రమే వస్తాయి. తమరికి తెలుసు, గౌరవసభ్యులు శ్రీ నాగేశ్వర్ గారు మరియు ఇతర పెద్దలందరికీ కూడా తెలుసు, నల్లగొండ ఏమి పాపం చేసిందో మీకు కూడా తెలుసు. పక్కకే తలాపున ఉంటది నాగార్జునసాగర్, త్రాగేనీళ్లకు మాత్రం నోచుకోలేదనే విషయం తెలువదా? శ్రీ వాజ్‌పేయిగారు ప్రధానమంత్రిగా ఉన్ననాడు నల్లగొండ జిల్లానుంచి వెళ్లి ఆ ఎముకలు వంకర పోయిన వారిని, నడుములు వంకర పోయిన వారిని ఆయన వద్దకు తీసుకుపోయి టేబుల్ మీద వేస్తే ఆయన చలించిపోయిన సందర్భం ఇప్పటికీ గుర్తుండాలి. ఎప్పుడది? స్వాతంత్ర్యం వచ్చి 67 సంవత్సరాలు గడిచినప్పటికి కూడా ఈనాటికి కనీసం మంచినీళ్లు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి ఉంటే, Are we in a progressive manner or are we in a regressive manner? కొంచెం అర్థంచేసుకోవాలి. ఇది ప్రగతికి సూచిక కాదు. తప్పకుండా ఇది

తిరోగమనానికి మాత్రమే సూచిక. అందుకనే, కనీసం 67 సంవత్సరాల స్వతంత్ర్య భారతావనిలో 57 సంవత్సరాల సమైక్యరాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి త్రాగునీరును కూడా ఈరాష్ట్రం, ఈదేశం ఇవ్వలేకపోయింది.

గుజరాత్ నేడు అభివృద్ధిచెందుతున్న రాష్ట్రమని మనమంతా అనుకుంటున్నాము కాబట్టి అక్కడ సౌరాష్ట్రప్రాంతంలో బాగా కరువుకాటకాలు వచ్చి నీటికి ఇబ్బంది అవుతున్న ప్రాంతాల్లో వాటర్‌గ్రిడ్ పథకాన్ని అమలుచేయడాన్ని మంత్రులబృందం మరియు అధికారులంతా చూసి impress అయి ఆ పథకం బాగుందని మనం కూడా ఆ వాటర్‌గ్రిడ్ పథకాన్ని చేపట్టడం జరిగింది. దానికి సంబంధించిన కాంట్రాక్టులు, సిస్టమ్ మొదలైన విషయాల గురించి సంబంధిత మంత్రులు ఈ సభకు వచ్చినపుడు తప్పకుండా సమాధానం చెబుతారు. కానీ, నేటి ప్రాజెక్టులలో పది శాతం నీటిని తప్పకుండా త్రాగునీటికోసం కేటాయించుకున్నాము. గతంలో ఎన్నడూ ఈవిధంగా లేదు. ఈ త్రాగునీటిని పరిశ్రమలు, కార్పోరేట్ కంపెనీలు మరియు ఇతర కంపెనీలకు డబ్బులు వసూలుచేసి ఇవ్వాలని దీనిలో ప్రొవిజన్ పెట్టుకోవడం జరిగింది. కాబట్టి కార్పోరేట్ మరియు ఇతర కమర్షియల్ కంపెనీలకు నీటిని ఉచితంగా ఇవ్వడం జరగదు. ఈ ప్రభుత్వం పేదప్రజల మీద భారం వేయకుండా పరిశ్రమలు, కార్పోరేట్ మరియు ఇతర కంపెనీలపై ఛార్జీలను వసూలుచేసి ఇవ్వడం జరుగుతుందని నేను తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో పేదప్రజల వద్ద పన్నులరూపంలో ఈ ప్రభుత్వం డబ్బును వసూలుచేయదని నేను ఈ సందర్భంగా తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. హడ్కో మరియు ఇతర బ్యాంకులు ఇచ్చే లోన్లు ప్రభుత్వ గ్యారంటీతో మాత్రమే వస్తాయి. తప్పకుండా ఈ పథకాన్ని మనమంతా హర్షించాలని నేను తమరిద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, విద్యుత్ విషయానికి వస్తే, ఎండాకాలంలో సభలు జరుగుతూ ఉంటే, మనం ఎన్నోసార్లు చూసినాము, లాంతర్లను పట్టుకుని వచ్చినవాళ్లను చూసినాము, దీపాలు పట్టుకుని వచ్చినవాళ్లను చూసినాము, ఎండిన మొక్కజొన్న పొత్తులను పట్టుకుని వచ్చిన వాళ్లను చూసినాము, వరిని అట్లానే పీక్కొని గంటలను పట్టుకుని ఆయా సభలకు వచ్చినవాళ్లను కూడా మనం చూడడం జరిగింది. అందువల్లనే దేనిది దానికే ఒప్పుకోవాలి. వారి వల్లనే కావచ్చుగాక! వారే ఇవ్వచ్చుగాక! మాద్వారా ఒక మెగావాట్ విద్యుత్ కూడా రాకపోవచ్చు గాక! కానీ, ఉన్నంతలో దానిని streamline చేసుకుని ముందుకు వెళ్లడం జరుగుతోంది. ఒకప్పుడు పి.ఎల్.ఎఫ్. 80 శాతం సామర్థ్యం ఉండేది. వారు శంకుస్థాపన చేసినటువంటి భూపాలపల్లి ప్రాజెక్టు రికార్డు స్థాయిలో నేడు 95 శాతం వరకూ పి.ఎల్.ఎఫ్. సామర్థ్యాన్ని పెంచుకుని, నేడు తక్కువ పడితే, ఎన్ని నిధులైనా ఫర్వాలేదని చెప్పి బయటనుంచి కొనుక్కుని తెచ్చుకుని నేడు కరెంటు కష్టాలు లేకుండా చేస్తున్న విషయంపై వారు ఎందుకు ప్రశంసించరని నేను తమరిద్వారా అడుగుతున్నాను. కనీసం వారు అంగీకరించవలసిన విషయం ఏమిటంటే, అయ్యో! ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలే అవ్వవచ్చుగాక! అనుభవం లేకపోవచ్చుగాక! కానీ, సమర్థవంతంగా మేనేజ్ చేస్తున్నామని ఒకమాటను వారు చెబితే మేము చాలా సంతోషించే ఆస్కారముంటది. మాలాంటి పనిచేసేవారికి మరింత పనిచేయాలనే సంకల్పం ఉంటుంది తప్ప అదేపనిగా వారు pin-pointed గా మా మెదళ్లలో అంకుశంతో పొడుస్తున్నట్లుగా ఉంటే మాకు బాధ అవుతుందా లేక ఉత్సాహాన్ని నింపినవారవుతారా, మమ్మల్ని ప్రోత్సహించినవారవుతారా అనే విషయాన్ని అర్థంచేసుకోవాలని మాత్రమే నేను వారిని తమరిద్వారా కోరుతున్నాను. దయచేసి ఎప్పుడూ కూడా వారు అటువంటి నెగెటివ్ ఒపీనియన్‌తో ఉండరాదని, మంచిని మంచిగా ప్రోత్సహించాలని, చెడును ఎల్చి చెండాడాలని, చెడు చేసినట్లయితే తప్పకుండా గుర్తుచేసే ప్రయత్నం చేయాలని తమరిద్వారా నేను వారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

అధ్యక్షా, కాకతీయ మిషన్ గురించి శ్రీ షబ్బీర్ అలీగారు ఒక గొప్ప మాటను చెప్పారు. అవును, మా ఉద్దేశ్యం కూడా అదే. ఒక చెరువును ఎస్టిమేట్ వేయాలంటే ఎంత సమయం పడుతుందో మీకు తెలుసు. అటువంటిది, మొత్తం 46 వేల చెరువులకుగాను, 9 వేల చెరువులను మేము ఎస్టిమేట్‌చేయాలంటే ఎంత సమయం పడుతుందో ఒక్కసారి చెప్పండి. మీకు తెలుసు, సమైక్య రాష్ట్రంగా ఉన్ననాడు మేజర్ ఇరిగేషన్ అని చెప్పి, ఈ చెరువులన్నీ కూడా మైనర్ ఇరిగేషన్‌లో పెట్టి మొత్తం సిబ్బంది లేకుండా చేసి, నిర్వీర్యం చేసి, ఒకనాడు 60 శాతం పంట పొలాలకు నీరిచ్చిన మన చెరువులను, సభ్యులు రంగారెడ్డిగారు చెప్పినట్లు, దాదాపు 240 నుంచి 260 టి.ఎమ్.సి.ల నీటిని అట్టిపెట్టుకునే కెపాసిటీ ఉన్న చెరువులని వారు ఏదైతే చెప్పారో అవన్నీ defunct అయిన మాట వాస్తవం కాదా అని నేను వారిని తమరిద్వారా అడుగుతున్నాను. గౌరవనీయులైన షబ్బీర్ అలీగారూ! నేడు మీ నియోజకవర్గంలో లేవా, చెప్పండి. 20 లేదా 30 సంవత్సరాల క్రితం, మీకు తెలుసు, మాకు తెలుసు, ఆ మట్టిని మనమే బళ్లలో తీసుకునివెళ్లేవాళ్లం. ఎండాకాలం వచ్చిందంటే, ఆ బళ్ల తీర్థం మాదిరిగా పోతూ ఉండేవి. కానీ, నేడు ఆ విధంగా లేదు. 20 సంవత్సరాల నుంచి చెరువుల నుంచి మట్టిని తీసిన సందర్భాలు ఎప్పుడైనా మనం చూశామా చెప్పండి. నేడు మొత్తం చెరువుకట్టలన్నీ కూడా నాశనం అయ్యాయి. నేడు మత్తడిలు కూడా పోయాయి.

తూములు ఎత్తిపోతే నాచిన్నతనంలో గుడిమేసుకునేది, నాకు తెలుసు, యాతం పెట్టుకునేది. 10 అడుగులు, 12 అడుగుల నీరుండేది. నేడు చెరువు తూము కింద పోయింది. మట్టి పైకి అయింది. మీరే చేస్తున్నారా అని అడుగుతున్నారు. మేము చేయకపోవచ్చు, కాకతీయుల కాలంనాడే చెరువులు రూపాంతరం చెంది ఉండవచ్చు, నిజాం కాలంనాడే ఆ చెరువులు తవ్వి ఉండవచ్చు. కానీ, అవన్నీ defunct అయిపోయినమాట వాస్తవం కాదా? నేడు వాటిని పూర్తిస్థాయిలో మత్తడి కావచ్చు, పూడిక కావచ్చు, కట్ట కావచ్చు, మిగిలిన ఏదైనా aspect కావచ్చు, మేము చేస్తున్న అన్ని పనులను వారు తప్పుపట్టే పనిచేస్తే బాధ అవుతుంది. వారు చెబుతున్నట్లుగా ఎండాకాలంలో తప్పకుండా.....

(అంతరాయం)

శ్రీ ఈటెల రాజేందర్: మాఅన్నగారు, మా ఉపముఖ్యమంత్రిగారు ఇరిగేషన్ మంత్రిగా పనిచేశారు.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ అలీ : అధ్యక్షా, మిషన్ కాకతీయ ద్వారా ఒకేసారి 9 వేల చెరువులను తీసుకుంటున్నట్లుగా మంత్రిగారు చెప్పారు. మేము వారిని ప్రశంసిస్తున్నాము, చాలా బాగా చేయాలని కూడా కోరుతున్నాము. నేను ఏమిచెప్పానంటే, పనులు ఆలస్యం కావడం, వర్షాలు రావడంతో, ఆ చెరువులు మునిగిపోతే కాంట్రాక్టరుకు లాభం జరుగుతుందేమో, ఆ విషయాన్ని ఆలోచనచేయాలని, మనం ఒక బిల్డింగు కడితే, ఒక రహదారి నిర్మిస్తే, ఎప్పుడైనా పోయి దానికి కొలతలు చేయవచ్చు, దానిమీద investigation చేయవచ్చని చెప్పినాను తప్ప, వారు చెప్పారు, గత సంవత్సరం 201314వ సంవత్సరంలో ఇవే చిన్న చెరువులకు కామారెడ్డి అనే ఒక్క నియోజకవర్గంలో మైనర్ ఇరిగేషన్ ద్వారా రూ.12కోట్లుతో 62 చెరువులను మరమ్మత్తులు చేసిన విషయాన్ని కూడా కావాలంటే ఇరిగేషన్ శాఖతో మీరు ఎంక్వైరీ చేసుకోండి.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, అవును, వారితో నేను ఏకీభవిస్తున్నాను. సభలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేసిన గౌరవనీయులు ఉపముఖ్యమంత్రిగారు ఉన్నారు. గతంలో కూడా నాగార్జునసాగర్ దిగువ ప్రాంతం మరియు ఇతర ప్రాంతంలో మార్చి, ఏప్రిల్ మాసాల్లో sanction ఇచ్చేవారు. జూన్ నెలలో బిల్లులు ఎత్తుకునేవారు. పనులు చేశారా, చేయలేదా, మట్టిని త్రవ్వారా, త్రవ్వలేదా, మొదలైనవన్నీ జరిగిపోయాయి. అదంతా గతం. దోపిడీ అంతా జరిగిపోయింది. నేడు తెలంగాణ ప్రభుత్వం యొక్క స్పిరిట్ ఏమిటంటే, గతంలో మాదిరిగా మట్టి తీయకుండానే డబ్బులు తీసుకునే పద్ధతికి ఆస్కారంలేదని నేను తమరిద్వారా హామీ ఇస్తున్నాను. ఏ పార్టీకి చెందినవారైనా, మొత్తం అందరి గ్రామ సర్పంచ్‌లు, ఎమ్.పి.టి.సి., జడ్.పి.టి.సి.లు, శాసనసభ్యులు మరియు శాసనపరిషత్ సభ్యులందరినీ కూడా ఈ మిషన్ కాకతీయను తప్పకుండా మానిటర్ చేయాలని చెబుతున్నాము. ఎక్కడైనా ఏదైనా తప్పులు జరిగితే తప్పకుండా పనిష్మెంట్ అనేది ఉంటుంది. నేను గతంలో కూడా ఒకసారి చెప్పాను. ఇది రాజులసొమ్ము కాదు, రాళ్లపాలు అసలే కాదు, ఇది తెలంగాణ ప్రజల చెమట పైసలని నేను గతంలో చెప్పాను.

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి: అధ్యక్షా, నాగార్జునసాగర్ పనులలో దోచుకున్నారని చెప్పారు. నేను మాట్లాడినప్పుడు కూడా చెప్పాను, స్పిల్‌వే పనుల్లో ఎంక్వైరీ జరిగి, పనిష్మెంట్ జరిగి, రికవరీ జరిగినటువంటి కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి. కానీ, మళ్లీ వారికి పనులు వస్తున్నాయి. దయచేసి ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. గతంలో ఎవరో చేశారని బ్లేమింగ్‌గేమ్ మాదిరిగా కాదు. గౌరవసభ్యులు చెప్పిన ఉద్దేశ్యం ఏమిటంటే, పనులు పూర్తికాకుండానే వర్షం వస్తే, ఆ పనులు చేసినట్లుగా కాంట్రాక్టరు చెబుతాడు. నేను ఇంజనీర్లందరినీ విమర్శంచడం లేదు. కొంతమంది ఇంజనీర్లు కూడా బినామీ పేర్లతో కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఉన్నారు. వారందరిపై ఏ.సి.బి. విచారణ చేపట్టండి. నేను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాను. దయచేసి అటువంటి సంఘటనలు జరగకూడదు, బంగారు తెలంగాణ ఉద్దేశ్యంతోనే వారు రైట్‌స్పిరిట్‌లో తీసుకోవాలి. గతంలో జరిగిన మంచి విషయాలను చెప్పుకోలేక, తెలంగాణను ఇచ్చికూడా మేము ఇక్కడ కూర్చున్నాము. వారు తెలంగాణ ఉద్యమస్ఫూర్తితో మంచి మాటలతో వారు అక్కడ కూర్చున్నారు, అదీ పరిస్థితి.

శ్రీ కడియం శ్రీహరి (ఉప ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖా మాత్యులు): అధ్యక్షా, మిషన్‌కాకతీయ ఒకగొప్ప కార్యక్రమం. దానిని కంట్రోవర్సీ చేయవద్దని ప్రత్యేకంగా తమరిద్వారా నేను సభ్యులను కోరుతున్నాను. ఎందుకంటే, గోదావరి బేసిన్‌లో, క్రిష్ణాబేసిన్‌లో మైనర్ ఇరిగేషన్ చెరువులలో 265 టి.ఎమ్.సి.ల నీటి నిల్వ ఉంటుందని అంచనా వేయడం జరిగింది. కానీ, ఎన్నడూ కూడా 100 టి.ఎమ్.సి.ల స్టోరేజికి మించి మన చెరువులు లేవు. కారణం ఏమిటంటే, మన చెరువులు, కుంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి, అన్యాక్రాంతం అయ్యాయి. పట్టించుకునే వారు లేకుండా పోయారు. మనకు తెలియని విషయం కాదు. మన గ్రామాల్లో గత 30 లేదా 40 సంవత్సరాల క్రితం చెరువులు, కుంటలలో నీరు విస్తారంగా ఉండేది. ఇప్పుడు ఆ చెరువులు, కుంటలలో నీరు ఉండడంలేదు. అందుకనే, ఆ చెరువులన్నీ కూడా మిషన్ కాకతీయ ద్వారా

పునరుద్ధరించాలని ఒక ఆలోచనతో దాదాపు 46 వేల చెరువులను వచ్చే నాలుగు సంవత్సరాలలో పూర్తిచేయాలనే ఒక సంకల్పంతో ఆ కార్యక్రమాన్ని చేపట్టినపుడు తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన ప్రజాప్రతినిధులంతా రాజకీయాలకు అతీతంగా ఆ కార్యక్రమంలో పాల్గొని తప్పకుండా అది జయప్రదం అయ్యే విధంగా ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇవ్వాలని నేను తమరిద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

రెండవ విషయం, ఈ పనులన్నీ కూడా ఆన్‌లైన్ టెండర్ల ప్రక్రియ ద్వారానే జరుగుతుంది. ఇంతకుముందు కూడా ఆన్‌లైన్ లోనే జరిగాయి. ఇప్పుడు కూడా ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. కానీ, ఇంతకుముందు కాంట్రాక్టర్లకు ఎస్టిమేట్ చేసుకునే అవకాశం ఇచ్చి వారి ఇష్టమొచ్చిన రీతిలో వారు ఎస్టిమేట్ చేసుకుంటే దానిపైన 5 శాతం పెంచి కాంట్రాక్టులు ఇవ్వడం జరిగింది. కానీ, ఈనాడు ఆ విధంగా కాదు. ఈరోజు ఎస్టిమేట్ చేసి, ఆ ఎస్టిమేట్‌ను ఆన్‌లైన్‌లో పెట్టి కాంట్రాక్టర్ల నుంచి మనం టెండర్లను ఆహ్వానిస్తే, సగటున 15 నుంచి 20 శాతం తక్కువగా ఈనాడు టెండర్లు వచ్చాయి. చరిత్రలో ఎన్నడైనా ఆరకంగా జరిగిందా అని నేను తమరిద్వారా వారిని అడుగుతున్నాను. అంతేగాక, జలయజ్ఞం పేరుతో వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, లూటీచేసి నేడు జైళ్లపాలు అవుతున్నది ఎవరు? కాబట్టి వారి ఆలోచనను, పని విధానాన్ని మామీద రుద్దవద్దని నేను కోరుతున్నాను. దయచేసి మిషన్ కాకతీయను రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకెళ్లడానికి సహకరించాలని తమరిద్వారా గౌరవసభ్యులను నేను కోరుతున్నాను.

5.20 సా. శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఇప్పుడు అప్రాప్రియేషన్ బిల్లు మీద చర్చ జరుగుతుంది. దీనికి జవాబు ఇవ్వవలసింది ఆర్థిక శాఖా మాత్యులు. ఆయనకున్న అంశాలు, అధికారులు ఆయనకిచ్చిన సమాచారంతో ఆయన జవాబు చెబుతారు. మనము in depth గా సబ్జెక్ట్స్‌లోకి వెళితే ఎలా? ఇప్పుడు మా పార్టీ సభ్యులు సూచనలిచ్చారు. ఇలా, ఇలా కానీయద్దు అని చెప్పారు. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతారండి, వారి భావనలు వారు చెబుతారు. In democracy, you should always remember that opposition always have their say and the Government will have its way. మీరు ఏదోవిధంగా బయటపడాలి. దానికేదో లోతుగా చర్చిస్తామంటే ఎలా?

( అంతరాయం )

ఒక్క నిమిషం నన్ను మాట్లాడనివ్వండి. నన్ను పూర్తి చేయనివ్వండి. బడ్జెట్‌లో ప్రతి అంశం వస్తుంది. ప్రతి అంశం మీద ఆర్థికశాఖ మంత్రి గారిని వివరంగా మాట్లాడమంటే, మాట్లాడలేరు. సంబంధిత మంత్రులందరు అందుబాటులో ఉండరు. కావాలంటే నీటిపారుదల శాఖ మీద ప్రత్యేకంగా చర్చ పెట్టండి. మాట్లాడుదాం. అందుగురించి దయచేసి సబ్జెక్ట్ పరంగా అప్రాప్రియేషన్ బిల్లుపైన ఆర్థిక శాఖకు సంబంధించిన అంశంపైన చర్చించండి, దానికి అభ్యంతరం ఏమీ లేదు. దానికి అర్థం ఉంటుంది. కానీ, మనం ప్రతిదానికి చర్చను ప్రక్కదారి పట్టిస్తే ఎలా? మావాళ్లు ఏమైనా సూచనలిస్తే దానికి మీరు చెప్పే జవాబు చెప్పండి. అంతే కానీ, మరీ involve అయి పోవాల్సిన అవసరం లేదు. కాబట్టి తొందరగా ముగించండి.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, నేను కూడా తొందరగా ముగిస్తాను. గౌరవ సభ్యులు మంచి సూచనలు చేశారు.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడినప్పుడు చర్చించడానికి ప్రతిపక్షసభ్యులు లోతుగా ఎవరూ పోలేదు. మంత్రులే లోతుగా చర్చిస్తున్నారు. డిమాండ్స్ మీద చర్చించినట్లు చర్చించడం కరెక్ట్ కాదు. నేను కూడా మూడుసార్లు అసెంబ్లీలో ఉన్నాను. ఇప్పుడు కౌన్సిల్‌లో ఉన్నాను. ఒక పద్ధతితోని వ్యవహారం చేయాలని చెబుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, ఋణమాఫీ మీద సభ్యులు ఒకమంచి సూచన చేశారు. అదేమంటే, ఋణాలు కట్టాల్సిన రైతులు దాదాపు రూ.10వేల నుండి రూ.1లక్షవరకు కట్టాల్సిన వారున్నారు. ఈ విషయం మీద కూడా మేము అంతర్గతంగా ఆర్థికశాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పెద్ద ఎత్తున చర్చించుకున్నాము. కానీ, అప్పటికే రైతులకు 25శాతం ఋణమాఫీ చేస్తామనే జీఓ విడుదల చేయడం జరిగింది.

రూ.10వేల ఋణం బాకీ ఉన్నవారికీ 25శాతమే, రూ.1లక్ష ఋణం బాకీ ఉన్నరైతులకు కూడా 25శాతమే ఋణమాఫీ చేయడం జరుగుతుందనే చర్చ శాఖా పరంగా జరిగింది. అదే కాకుండా రూ.10వేల నుండి రూ.30వేల వరకు ఋణ బాకీ ఉన్నటువంటి రైతు ఋణాలు మొత్తంగా చెల్లిస్తే 34లక్షల మందిలో దాదాపుగా 10, 15లక్షల మంది రైతుల ఋణాలు తీరుతుండేడిది కదా, ప్రభుత్వానికి టెన్షన్ ఉండకపోయేది, మంచిపేరు వస్తుండేది కదా అని అనుకోవడం జరిగింది.

మళ్లీ ఈమధ్యనే రూ.25వేల లోపు ఋణాలు బాకీ ఉన్నవారు ఎంతమంది రైతులున్నారో తెలియజేస్తే ఒకసారి ఆలోచిస్తామని అధికారులను ఆదేశించడం జరిగింది. గతంలో మేము కూడా ఆలోచించాము అలాగే మీరిచ్చిన సూచనను కూడా పరిగణలోకి

తీసుకొని రెండవ installment చెల్లించేటప్పుడు ఉన్న బడ్జెట్‌లో ప్రాక్టికల్‌గా ఎలా సాధ్యమౌతుందో చూసి ఆలోచిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మొత్తంగా రైతులకు ఋణమాఫీ చేసే దానిలో ప్రస్తుతం ప్రభుత్వం రూ.4,250కోట్లు అసలు ఇచ్చాము, రూ.380కోట్లు వడ్డీకోసం నాన్‌ప్లాన్‌లో పెట్టుకొన్నాము దాంతో 25శాతం ఇచ్చే ఋణాన్ని కూడా ముగిస్తాము.

ప్రభుత్వం 25శాతం లోను చెల్లిస్తే, రైతులకు మళ్లీ 30 నుండి 45శాతం వరకు బ్యాంకులు లోనిచ్చాయి. ప్రభుత్వం మళ్లీ 25శాతం చెల్లించిన తరువాత తప్పకుండా వచ్చే సంవత్సరానికి 70 నుండి 80, 90శాతం ఋణాలు తీసుకునే వెసులుబాటు ఉంటుందని చెప్పి తమరి ద్వారా మనవి చేస్తున్నాను. అక్కడక్కడా ఇంకా కొన్ని జిల్లాల పరంగా బ్యాంకు వారు తప్పు చేశారు, మాకు కొన్ని ఋణాల మాఫీ జరగలేదని ఎవరైతే కొందరు రైతులు అంటున్నారో వారి ధరఖాస్తులు కూడా పరిశీలిస్తామని, వారికి న్యాయం చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

బడ్జెట్‌లో వ్యవసాయానికి నిధులు సరిగా కేటాయించలేదనే మాట ఏదైతే ఉందో, అది కరెక్ట్ కాదు. దాంట్లో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం గతంలో రూ.400కోట్లు కేటాయించడం జరిగింది. కానీ ఈసారి రూ.100కోట్లు కేటాయించడం జరిగింది. ఎందుకంటే, ప్యాడీ కొనడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు, వారి పద్ధతిలో నిధులు ఇస్తున్నారు కాబట్టి మనకు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పోయినప్పుడు డబ్బు ప్రత్యక్షంగా అవసరం పడుతలేదని కొంత తక్కువగా కేటాయించుకోవడం జరిగింది. అలాగే మక్కలు కొనుగోలు చేసుకునేటువంటి వెసులుబాటు మార్క్‌ఫెడ్ ద్వారా చేసుకుంటాము. మార్క్‌ఫెడ్‌లో కొనుగోలు చేసుకోడానికి కూడా నాబార్డ్ వారు లోను ఇస్తారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం లోను ఇచ్చేటువంటి ఆస్కారం లేదు. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా గత సంవత్సరం నిధుల అవసరం అంతగా రాలేదు. అయినా ప్రభుత్వం రూ.100కోట్లు కేటాయించుకోవడం జరిగింది. ఒకవేళ అత్యవసరంగా రూ.200కోట్లు గానీ, రూ.300కోట్లు గానీ అవసరం పడితే తప్పకుండా దానిని మార్చుకునే వెసులుబాటు ఉంటుంది. కాబట్టి దానిమీద ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

అందులో ఆనాటికి, ఈనాటికి తేడా ఉన్నటువంటి అంశం ఏమంటే, ఆనాడు ఈ ఋణమాఫీని అమలు చేస్తారా? నిధులు ఎక్కడి నుండి తెస్తారనే అనుమానం ఉండేది. అలా కాకుండా ఈరోజు అందరు ప్రత్యక్షంగా గుర్తిస్తున్నారు. ఈరోజు డ్రిప్ ఇరిగేషన్‌కి ఎస్సీ, ఎస్టీలకు గతంలో ఉన్నటువంటి ఒక హెక్టారుకే కాకుండా వందకు వంద శాతం ఐదు హెక్టార్ల వరకు అంటే 12.5ఎకరాలకు సబ్సిడీ ఋణాలు అమలు చేస్తున్నాము.

అలాగే గ్రీన్ హౌజ్‌కి రూ.250కోట్లు కేటాయించిన నాడు ఇది అయితదా? ఇది ఎట్ల చేస్తారనే భావన ఉండేది. వందకు వంద శాతం ల్యాండ్ చేయబోతున్నాము. అధ్యక్షా, ఒక్కసారి గౌరవ సభ్యులు ఆలోచన చేయాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. సబ్సిడీ అనేది రైతులకు ఒక లక్ష రూపాయల కంటే ఎక్కువ ఇచ్చిన చరిత్ర ఎప్పుడైనా ఉందా అని ఆలోచన చేయాలని కోరుతున్నాను. మూడెకరాల గ్రీన్ హౌజ్‌కి ఒక ఎకరం చొప్పున రూ.35లక్షలు అవుతుంది. అంటే మూడెకరాలకి ఒక కోటీ ఐదు లక్షల రూపాయలు అవుతుంది. ఒక కోటీ ఐదు లక్షల రూపాయల్లో ప్రభుత్వ పరమైన సబ్సిడీ 75శాతం అంటే, ఒక రైతుకి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రూ75లక్షల నుండి రూ.80లక్షలు అనేది మరచిపోవద్దని మనవి చేస్తున్నాను. అంటే దాదాపుగా ప్రభుత్వం ఒక కోటి రూపాయల సబ్సిడీ ఇచ్చినటువంటి సందర్భాలు ఎప్పుడైనా ఉన్నాయా? అని నేను గౌరవ సభ్యులను మీద్వారా అడుగుతున్నాను. అందుకనే గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారు వారి శాఖకు రూ.250కోట్లు పెట్టుకున్నప్పటికీ ఎక్కడా కూడా మిగలడం లేదని, అందుకని ఈ సంవత్సరం కూడా తన శాఖకు కేటాయించేటువంటి రూ.250కోట్లు తనకి పక్కకు పెట్టండని అడుగుతున్నారు.

గౌరవ సభ్యులు గతంలో మంత్రులుగా చేసిన వారు కూడా ఇక్కడున్నారు. గతంలో కూడా back end సబ్సిడీ ఉండేది. కానీ, ఈరోజు మొదలే సబ్సిడీ ఇస్తున్నాము. ఆ గుణాత్మకమైన మార్పులను దయచేసి గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. అలానే ఫలానా కంపెనీ వారి విత్తనాలే కొనుక్కోవాలి, ఫలానా దుకాణంలోని విత్తనాలు మాత్రమే కొనుక్కోవాలనే పద్ధతి ఉండేది. ఈరోజు అలాంటిదేమీ లేకుండా వారు ఏ దుకాణంలో కొనుక్కున్నా, ఏ కంపెనీవి తీసుకొన్నను వెసులుబాటు కల్పిస్తున్నాము. ఒక్క మాటలో చెప్పాలంటే పారదర్శకంగా చేసే ప్రయత్నం చేశామని, దానిని దయచేసి అర్థం చేసుకోవాలని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

వ్యవసాయానికి ఎంత చేసినా కొంత తక్కువగానే అనిపిస్తుంది. గ్రీన్ హౌస్‌కి రూ.250కోట్లు పెట్టినా, డ్రిప్ ఇరిగేషన్‌కి రూ.100కోట్లు పెట్టినా లేదా ఇంకేమైనా చేసినా కూడా వ్యవసాయానికి తక్కువనే నేను భావిస్తున్నాను. ఉద్యమకారులుగా మాట్లాడుతున్నారని అనుకోవచ్చు గానీ, ఈ దేశంలో త్యాగధనులు ఇద్దరే, ఇద్దరున్నారు. నేను చెప్పింది కాదు. నాకు తెలిసి లాల్ బహదూర్ శాస్త్రి చెప్పారని అనుకుంటున్నాను. "జై జవాన్, జై కిసాన్" అని అన్నారు.

ఈదేశంలో త్యాగముంటూ చేస్తే రక్తాన్ని చెమటగా మార్చి ఈ దేశ సౌభాగ్యం కోసం, ఈదేశ ప్రజల కోసం పట్టెడు అన్నం పెట్టేవారు రైతులు, సైనికులనే భావనే మాకుంది. అప్పుడప్పుడు చూస్తూ ఉంటే, చాలా మంది ఎకనామిస్టులు, పెద్ద, పెద్ద నాయకులు, పెద్ద పెద్ద వారు మాట్లాడుతూ కంప్యూటర్ యుగం వచ్చింది సబ్సిడీలు ఎందుకివ్వాలండి ఎవరికి తెలివి ఉంటే వారు ముందుకు పోతారని, ఎవరి కాళ్లమీద వారు బ్రతకాలి, ప్రభుత్వం ఎన్ని రోజులని సపోర్టు చేస్తుందనే మాట మాట్లాడుతుంటారు. కానీ వ్యవసాయం దాని క్రింద రాదు. ఒక ఎకరం వ్యవసాయం చేసే రైతు పదివేలో, పదిహేనువేల వరకో తన శ్రమను రాష్ట్ర ప్రభుత్వానికి దారపోస్తాడు తప్ప, తను పదిహేను వేలో, ఇరవై వేలో రాష్ట్ర ప్రభుత్వం నుండి పొందే ఆస్కారం ఉండకూడదనేదే మా లెక్క అధ్యక్షా.

ఎకరం భూమిలో పంట పండించాలంటే సంవత్సరంలో రెండు పంటలకు ఎంత ఆదాయం వస్తుంది, ఎంత పెట్టుబడి పెట్టాల్సి వస్తుందనేది లెక్క వేసి చెప్పాలన్నా ఇప్పుడు చెప్పగలుగుతాను. వచ్చిన పంటను అమ్ముకుంటే ఎంత ఆదాయం వస్తుందనేది లెక్క వేస్తే తెలిసిపోతుంది. అందుకని తెలంగాణ ప్రభుత్వానికి వ్యవసాయమే పెద్ద దిక్కని అనుకుంటున్నాము. Agriculture Growth Rate (-10.2) అని ఏదైతే అన్నారో, ఖచ్చితంగా అది సత్యమే. దానికి కారణం ఏమిటనేది సభ్యులందరికీ కూడా తెలుసు. వర్షాలు లేవు. గతంలో ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వరదలు వచ్చేవి. కానీ ఈసారి యునిఫాంగా పది జిల్లాలకు, పది జిల్లాల్లో ఎక్కడా కూడా వర్షాలు పడలేదు. కాబట్టి ఆ (-10.2) Growth Rate record అయ్యింది. అది మనందరికీ బాధాకరమైందే, అది ఎవరికీ కూడా మంచిది కాదు. కనీసం వచ్చే సంవత్సరమైనా వర్షాలు పడి ముందుకు పోతామనే ఆలోచనతో ఉన్నాము.

అధ్యక్షా, ధనం పరిగెరుకుంటే రాదు, పంట పండితే వస్తుంది. పంట పండాలంటే నీరు కావాలి, ప్రభుత్వం సపోర్టు చేస్తే ఎంత ఇస్తుంది. రాళ్ల వానలు పడి ఎండిపోతే ఎకరానికి ఎక్కువెక్కువ రూ.4000/- ఇచ్చాము. అంతకుముందు అది రూ.1250/- ఉండేది. వాటితో దున్నుడు కూళ్లు కూడా రావు. రైతులకు ప్రభుత్వాలు ఇచ్చేది ఎప్పుడూ కూడా పూర్తి సహాయం కాదు. తప్పకుండా మంచి వర్షాలు పడి, ప్రభుత్వం సహాయం చేసి వ్యవసాయం ముందుకు పోవాలిని కోరుకుంటున్నాము.

కరువు మండలాలను కూడా డిక్లేరు చేస్తున్నాము. కరువును ఎదుర్కొనేందుకు మంచినీటి సమస్యలకు గానీ, ఇతరత్రా సమస్యలకు గానీ Non-CRF క్రింద రూ.267కోట్లు విడుదల చేసుకోవడం జరిగింది. ఈమధ్య కాలంలో రాష్ట్రీయ కృషి విజ్ఞాన కేంద్రం క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి వ్యవసాయానికి వచ్చేటువంటి నిధులు కూడా తగ్గించింది. ఇది కూడా చాలా బాధాకరమైన విషయం. పంచాయతీ రాజ్ శాఖ, విద్యాపరమైన శాఖ, అంగన్‌వాడీ కేంద్రాలకే కాకుండా వ్యవసాయానికి కూడా తగ్గించినటువంటి సందర్భం. కాబట్టి అది కొద్దిగా బాధ కల్గించినప్పటికీ, ఆ బాధలను అధిగమించి రాష్ట్రప్రభుత్వం తరఫున వ్యవసాయానికి ఎక్కడా కూడా కోతలు పెట్టే ప్రయత్నం చేయమని చెప్పి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము.

మొదటిసారి fisheries విషయంలో ఒక రెవల్యూషన్ చూడబోతున్నారు. రెవెల్యూషన్ అనంగానే మీరు చేస్తరా, చూస్తరా అనుకోవద్దు. మనస్సు ఉంటే, మార్గం ఉంటుంది. తప్పకుండా fisheries విషయంలో నేను మరియు వ్యవసాయ శాఖా మంత్రి వర్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు జార్ఖండ్, చత్తీస్‌గఢ్ వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించి వచ్చాము. అక్కడ ఎంత గొప్ప సంపద వస్తుంది. ఆ సంపద ఎలా వస్తుందనేది చూసి వచ్చాము. కాబట్టి, వచ్చే సంవత్సరానికి తప్పకుండా ఎక్కడా లేని పద్ధతిలో గొప్పగా మత్స్య సంపద అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటాము.

అధ్యక్షా, తెలంగాణాని Egg Basket in India అని అంటారు. అలాంటి పౌల్ట్రీ ఇండస్ట్రీస్‌కి గతంలో ఒక్కనాడు కూడా ఒక్క రూపాయి పెట్టిన సందర్భమూ, గుర్తించిన సందర్భమూ లేదు. గతంలో శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు పౌల్ట్రీ ఇండస్ట్రీస్‌కి విద్యుత్తు కోసమని యూనిట్‌కి రెండు రూపాయల చొప్పున సబ్సిడీ అని జీఓ ఇచ్చారు కానీ అది అమలు కాలేదు. మొన్న ఈమధ్య మా ప్రభుత్వం లక్షన్నర టన్నుల మొక్కజొన్నలు మరియు విద్యుత్తుకి యూనిట్‌కి రెండు రూపాయల చొప్పున సబ్సిడీ ఇచ్చింది. అలాగే రాబోయే కాలంలో పౌల్ట్రీని కూడా వ్యవసాయ రంగం క్రిందకు తీసుకురావాలని మా ప్రభుత్వం ఆలోచిస్తుంది. అందుకనే ఇలాంటి విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నప్పటికీ గౌరవ సభ్యులు సపోర్టు చేయకపోతే కొంత బాధ అవుతుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

దేశంలోనే విత్తనాలు(seeds) పండించే ప్రాంతం, తెలంగాణ ప్రాంతమని తెలియజేస్తున్నాను. అంటే చాలా చోట్ల పండిస్తారు. కానీ, క్వాలిటీ సీడ్ పండించే ప్రాంతం తెలంగాణ రాష్ట్రం మాత్రమే. పండించిన విత్తనాలను కూడా స్టోర్ చేసేటువంటి ప్రాంతాలు కూడా మేడ్చల్, శామీర్‌పేట్, తుర్కపల్లి లాంటి మండలాలు మాత్రమే టాప్‌లో వస్తాయి. దీనిని గుర్తించాము కాబట్టి రాబోయే కాలంలో విత్తనాల తయారీ విషయంలో కావచ్చు, సీడ్ ప్రాసెసింగ్ విషయంలో

కావచ్చు అదేవిధంగా సీడ్‌ని స్టోర్ చేసేటువంటి విషయంలో కూడా seed bowl అనే విధంగా తెలంగాణ ప్రాంతాన్ని ప్రభుత్వం తప్పకుండా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తుంది.

ఇదే వ్యవసాయ శాఖ క్రింద గొర్రెల విషయంలో కూడా రూ.550కోట్లు కేటాయించుకోవడం జరిగింది. మొదటిసారి కేంద్ర ప్రభుత్వ బ్యాంకుతోటి రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానం చేసుకొని రూ.550కోట్లని యాదవ సోదరులకి గొర్ల లోన్ ఇవ్వాలని చెప్పి అనుకున్నాము. దానిని కూడా అమలు చేసుకోబోతున్నాము. బడ్జెట్‌లో ఉన్నయా? లేవా? మీరు ఎలా చూపించారనే అనుమానాలు గౌరవ సభ్యులు వ్యక్తం చేయద్దని తెలియజేస్తున్నాను. దయచేసి అనుమానం పాత రోగం అనే నానుడ్ని గుమనించండి. దీని అమలు కోసం అనునిత్యం అన్వేషించే ప్రయత్నం చేస్తాము తప్ప, మళ్లీ మీతోటి ఇది ఏమైంది అనే పద్ధతి రాకుండా చూసుకుంటాని, ఆ sensitivity ఉంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

పింఛన్లలో భర్తలు వదిలిపెట్టిన వారిది ఇంకా కొరు కాలేదు, అది చేయాల్సిన అవసరం ఉంది. అభయ హస్తం విషయంలో మొన్న నిర్ణయం తీసుకున్నాము, అది ఇచ్చేశాము. గతంలో సింగరేణి సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఎంప్లాయిస్‌కీ పింఛను రాలేదు, బీడీ కార్మికులకి పింఛను రాలేదు, ఆర్టీసి ఎంప్లాయిస్‌కీ రాలేదు, భర్తలు లేని వారికి రాలేదు, జోగినులకి రాలేదు, అభయ హస్తం వారికి రాలేదు. ఈ ఆరింటిలో మూడింటిని పరిష్కరించుకోవడం జరిగింది. ఆ ముగ్గురెవరెవరు అంటే అభయ హస్తం వారికి జీఓ ఇచ్చాము, వారికి డబ్బులు వెళ్లిపోయాయి. బీడీ కార్మికులకి వెయ్యి రూపాయల భృతి వెళ్లిపోయింది అందరికీ తెలిసిన విషయమే. సింగరేణి ఎంప్లాయిస్ రిటైర్డ్ అయిన వారు ఎవరైతే ఉన్నారో వారికి కూడా డబ్బులు వెళ్లిపోయాయి. ఇంకా మిగిలినటువంటి జోగినీ మరియు భర్తలు వదిలిపెట్టిన వారికి కూడా త్వరలోనే ఏదో ఒక పద్ధతిలో fulfil చేసే ప్రయత్నం చేస్తాము.

ఈరోజు రూ.4,000కోట్లు ఖర్చు పెట్టినప్పటికీ, సంక్షేమానికి పెద్దపీట వేయలేదు, సరిగ్గా పట్టించుకుంటలేరని నిన్న శాసనసభలో ఎవరో మాట్లాడారు. మేము కొట్లాడితే వచ్చాయని చెబుతున్నారు. కొట్లాడితే వస్తయా అధ్యక్షా. మా మ్యానిఫెస్టోలోనే వ్రాశాము. మా మ్యానిఫెస్టో ఎన్నికల కోసమో, ఓట్ల కోసమో వ్రాసుకున్నది కాదు. మా మ్యానిఫెస్టో ఒక భగవద్ గీతలాంటిదని, ఒక బైబిల్ లాంటిదని, ఒక ఖురాన్ లాంటిదని నేనే శాసనసభలో చెప్పడం జరిగింది. మ్యానిఫెస్టోలో ఉన్నవాటిని అమలు చేయడమే కాకుండా మ్యానుఫెస్టోలో లేనివాటిని కూడా కొన్నింటిని మానవీయ కోణంలో మేము ఆవిష్కరించడం జరిగింది. దానిలో భాగమే కళ్యాణ లక్ష్మీ.

5.40 సా. మా రిజ్విభాయ్ ప్రశ్నించాడు. ముస్లిం మైనారిటీలకు సంబంధించి ఇప్పటికే 7.5 రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. మాకు కులం మీద, మతం మీద, పార్టీల మీద వివక్ష లేదు. మేము మొత్తం తెలంగాణని ఒక యూనిట్‌గా భావిస్తాము. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి తప్పకుండా అవకాశం కల్పిస్తాము. అట్లనే బి.సి. సంక్షేమం విషయంలో పెద్దలు LOP గారు చెప్పారు. అది వాస్తవం. చాలా అధ్వాన్నమయిన, దయనీయమైన స్థితిలో కొన్ని కులాల వారున్నారు. ఆ జాబితాలో 33 కులాలు ఉన్నాయి. వారిని సంచార జాతులంటారు. గతంలో కూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ సంవత్సరం SC లకు, ST లకు, మైనారిటీలకు ఎంత ఖర్చయిందో చూసిన తరువాత, మన బర్డెన్ ఎంతో చూసిన తరువాత, సంక్షేమ పథకాలు వారికి విస్తరించినట్లయితే ఎంత బర్డెన్ పడుతుందో చూసిన తరువాత, తప్పకుండా విస్తరించుకుందాం. అలాగే దేశంలో నాకు తెలిసి పెళ్లిళ్లకు డబ్బులు ఇచ్చే పథకం ఎక్కడా లేదు. ఇది ఒక మంచి ఉద్దేశంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం. ఈ పథకాన్ని సంచార జాతులకి వర్తింపచేసే ప్రయత్నం చేస్తాము. అలాగే వారు చెప్పినదానిలో ఇంకొక సత్యముంది. బిసిలకు కార్పొరేషన్ కావచ్చు, ఫెడరేషన్ కావచ్చు, బిసి సబ్-ప్లాన్ కావచ్చు, గౌరవనీయులు శ్రీ సుధాకర రెడ్డిగారు లేవనెత్తారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు కానటువంటి మాట వాస్తవం. ఈ సంవత్సరం ఆ యా వర్గాలకు ఏఏ స్కీములు తీసుకురావాలి అనేది, ఎట్లా చెయ్యాలనేది, వారికి కేటాయించిన నిధులు ఎలా సద్వినియోగం చెయ్యాలన్నది ఆలోచిస్తాము.

పోయిన సంవత్సరం పరిస్థితి మీకు తెలుసు. అధికారులు లేక, పరిపాలన గాడిలో పడలేదు. ఆ విషయం మీ అంతరాత్మకు కూడా తెలుసు. ఈ సారి మటుకు మెరుగైన ఫలితాలు రావడానికి కృషి చేస్తాము. అల్టిమేట్‌గా BC ల బడ్జెట్ వస్తుందా, రాదా అని నేను చెప్పలేను గాని, 51% శాతం ఉన్న బి.సి. ల సంక్షేమానికి తప్పకుండా చర్యలు తీసుకుంటాము. తెలంగాణ Weaker Sections State అని ముఖ్యమంత్రిగారు ప్రకటించి ఉన్నారు కాబట్టి, ఆ వర్గాలను విస్మరించే ప్రసక్తి ఉండదు. వారి అభివృద్ధి జరగకుండా, రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందినట్లు కాదని మా ప్రభుత్వం భావిస్తుంది. అలాగే సంక్షేమంలో రేషన్ కార్డ్స్ మరో ముఖ్యమైన అంశం. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో 89.21 లక్షల రేషన్‌కార్డులు ఇచ్చాము. మేము మరొక గొప్ప జి.ఓ. కూడా ఇచ్చాము. నాలుగు గదుల ఇల్లు ఉన్నవారికి ఇవ్వవద్దని రాసిపెట్టినా, ఏడున్నర ఎకరాల మెట్ట పొలం, మూడున్నర ఎకరాల తడిపొలం, అలాగే రూరల్ ఏరియాస్‌లో లక్షన్నర వార్షిక ఆదాయం, పట్టణ ప్రాంతాలలో మూడు

లక్షల ఆదాయం అని రాసిపెట్టినా, ఒకవేళ MRO గనుక Certificate ఇచ్చినట్లయితే, రేషన్‌కార్డు ఇచ్చే మెలులుబాటుని ఆ MRO కే కట్టబెట్టిన ఘనత ఈ ప్రభుత్వానిది. పేదవారికి ఎక్కడా కూడా బియ్యాన్ని ఇవ్వకుండా చేసే ప్రసక్తే లేదు. ఒక్కొక్క కుటుంబానికి ఈ రోజు 60 కిలోల బియ్యం ఇవ్వడం జరుగుతున్నది. ఈ కార్యక్రమాన్ని 2,640 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్వహించడం జరుగుతున్నది. ఇంత గొప్ప కార్యక్రమం ఈ తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని చెప్పి మీ ద్వారా ఈ సభకు తెలియచేస్తున్నాను. మేము చెప్పిన వాటిలో 60,70 శాతము అమలు చేయకపోతే శ్రీ పోట్ల నాగేశ్వర రావుగారు, శ్రీ నర్సారెడ్డిగారు చెప్పాలి. ఆ ప్రభుత్వంలో కూడా ఇట్లాంటి పథకాలు అమలు చేస్తున్నారు. ఒకసారి వెళ్లి చూసి,రండి. వారు మనకంటే అనుభవజ్ఞులు. పనిలో పోటీ పడండి, మాటల్లో కాదు అని చెప్పారు. నేను ఒకటే చెప్పదలచుకున్నా అధ్యక్షా. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే నెం.1. State గా ఉద్భవించింది. నేను ఒక మాట అంటున్నాను. ఒకసారి సంక్షేమ పథకాలు ప్రారంభించిన తరువాత, ఏం చేసైనా ఇచ్చుకోవాలి. వాటిని మధ్యలో ఆపుతావా? బియ్యం ఆపుతావా? పేమెం లేకపోయినప్పటికి కూడా, ఈ సంక్షేమ పథకాలు ఆగకూడదు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మెన్ : మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. తరువాత మీరు వివరణలు అడగవచ్చు.

శ్రీ ఈటెల రాజేందర్ : కనీసం నా జవాబు తరువాతనైనా ప్రతిపక్ష సభ్యులు మనసు మార్చుకుంటారని, తెలంగాణ ప్రభుత్వం పట్ల విశ్వాసం ప్రకటిస్తారని, అభినందిస్తారని ఆశిస్తున్నాను. అధ్యక్షా, వాస్తవంగా వారు చెప్పింది కరెక్టు. నేను పెద్ద ఎత్తున మాట్లాడడానికి రాలేదు. కాని తెలుగుదేశం పార్టీ విధానం చూసిన తరువాత, వారు వాదన చేసే పద్ధతి చూసిన తరువాత, తప్పకుండా ఇంకా కొంత వారిని ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం ఉన్నదనిపించింది. మా విజ్ఞప్తిని ఇంకా వారికి చెప్పవలసిన అవసరం ఉంది.

మిస్టర్ ఛైర్మెన్: సార్ బడ్జెట్‌పైన జవాబు చెప్పండి. మిగతావాటి జోలికి పోకండి.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, సభని కొంచెం ఆర్డర్‌లో పెట్టండి. ఈ రోజు కేంద్రంలో ఆహార భద్రతా చట్టం వచ్చింది. వాళ్లు ఒక మనిషికి ఐదు కిలోల చొప్పున, కిలోకి రూ.3/ చొప్పున ఇస్తున్నారు. అందులో వారు ఒక నిబంధన పెట్టారు. పట్టణ ప్రాంతాలలో 41%, గ్రామీణ ప్రాంతాలలో 61% మాత్రమే బిలో పావర్టీ లైన్ అని ఒక లైన్ గీసుకున్నారు. దాని ప్రకారంగా 1.91 కోట్ల మందికి మాత్రమే ఆహార భద్రతా చట్టం ప్రకారంగా అర్హత వచ్చింది. కాని మన తెలంగాణ రాష్ట్రంలో 2.83 కోట్ల మంది ఇప్పటికే గుర్తించబడ్డారు. దాదాపుగా ఒక కోటి మందికి తెలంగాణ ప్రభుత్వమే ఆరు కేజీల బియ్యం సరఫరా చేస్తున్నదని మనవి చేస్తున్నాను. మూడు రూపాయలకి కిలో బియ్యం కేంద్రం ఇస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం ఒక్క రూపాయికే ఇస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఒక గొప్ప ఆశయంతోటి అంగన్‌వాడీ వ్యవస్థని ఏర్పాటు చేసింది. దాదాపు 70% మహిళలకి రక్తహీనత ఉంటుందని, పుట్టబోయే పిల్లలకి పెరుగుదల ఉండటం లేదు, వారికి ఆరోగ్య సమస్యలు వస్తాయని గుర్తించి, అంగన్‌వాడి సెంటర్లు పెట్టడం జరిగింది. గతంలో రూ.75 కోట్లని గుడ్ల కోసం పెడితే, దానిని రూ.211 కోట్లకి పెంచిన ఘనత ఈ తెలంగాణ ప్రభుత్వానిది.

కేంద్రం ఇదే అంగన్‌వాడీ సెంటర్ల కోసం గత బడ్జెట్‌లో రూ.17,800 కోట్ల పైచిలుకు కేటాయించితే , ఈ సారి మాత్రం రూ.8,000 కోట్లు మాత్రమే పెట్టింది. అంటే 48% మాత్రమే కేటాయించిగా, మనం వెరవకుండా, ఈ మంచి కార్యక్రమానికి ఎలాంటి విఘాతం కలుగకుండా, తెలంగాణ ప్రభుత్వం రూ.700 కోట్ల పైచిలుకుతో భర్తీ చేసే ప్రయత్నం చేస్తుందని చెప్పి, మనవి చేస్తున్నాను. ఇదే అంగన్‌వాడీ టీచర్లు ధర్నాలు చేసినప్పుడు, గుర్రాలతో తొక్కించిన చరిత్ర ఎవరిదో నేను చెప్పాల్సిన అవసరం లేదు. గుర్రాలతో తొక్కించబడిన ఆ మహిళలకు నెలకు రూ.4,500 జీతం ఉంటే, ఎవరూ కోరకుండా, ధర్నాలు చేయకుండా, ఉద్యమాలు జరగకుండానే, వారి జీతాన్ని రూ.7,000 కు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానిది. ఆయాలకి నెలకి రూ.2,200 ఉంటే, దానిని రూ.4,500 కు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానిది మాత్రమేనని సగర్వంగా ప్రకటిస్తున్నాను. ఇంతకంటే ఏం చెబుతాం అధ్యక్షా. అన్నం ఉడికిందా, లేదా చూడడానికి ఒక్క మెతుకు పట్టుకుంటే చాలాదా? మొత్తం అన్నం చూడవలసిన అవసరం ఉంటుందా? ఈ రోజు ఇన్ని పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం యొక్క నిజాయితీని శంకించే ప్రయత్నం చేస్తే, అది సూర్యుడి మీద ఉమ్మేసినట్లే ఉంటుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం )

ఒక్కమాట చెబుతున్నా అధ్యక్షా. తెలుగుదేశం హయాంలో పెన్షన్ రూ.75 ఉండేది. కాంగ్రెసు హయాంలో దానిని రూ.200కు పెంచారు. ఆ రెండువందల రూపాయల్ని ఒకేసారి అమలు చేసారా? తమరే చెప్పండి. దానిని కూడా మండలంలో మూడు భాగాలుగా చేసి, ఒక భాగాన్ని ఒకసంవత్సరం, మరొక భాగాన్ని మరొకసంవత్సరం ఇలా చేసిన చరిత్ర లేదా? డెబ్బై రూపాయల్ని రెండువందలకి పెంచి,

దానిని మూడు భాగాలుగా ఇచ్చిన ఘనత మీదైతే, దానిని ఐదు రెట్లు పెంచి, వెయ్యి రూపాయలు చేసి, ఒకే మొత్తంగా ఇచ్చి, అమలు చేసిన చరిత్రని విస్మరించవద్దు.

అలాగే దళితులకి మూడు ఎకరాల భూమి పథకం ఉంది. సంవత్సరానికి లక్ష ఎకరాలు ఇస్తామని మేము చెప్పలేదే. మూడు లక్షల కుటుంబాలు భూమి లేని వారున్నారని మీరు లెక్కలు చెబుతున్నారు. మా గౌరవ ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే అయ్యా, ఈ స్కీం నాకు చాలా తృప్తిని ఇచ్చే స్కీం. లక్షమందికి ఆ స్కీం అమలైనా, నా జీవితం ధన్యమయిపోయినట్లే, దయచేసి ఈ స్కీంని ఎవరూ శంకించవద్దు అని చెప్పి, క్యాబినెట్ మీటింగ్‌లో తన సహచరుల్ని ఒప్పించి, మెప్పించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికే దక్కుతుంది. మీకు తెలుసు గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఉన్న మాట వాస్తవం. వచ్చే సంవత్సరానికి లెక్కలు చూసిన తరువాత మనం మాట్లాడుకుందాం. ఇందులో ఏవైనా అవరోధాలుంటే, వాటిని సవరించుకుని, ముందుకు తీసుకుపోయే ప్రయత్నం తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను. మరొకసారి రికార్డ్‌లో ఉండే విధంగా చెబుతున్నాను. మేము సంవత్సరానికి యాభైవేల మందికి ఇస్తామని గాని, లక్షమందికి ఇస్తామని గాని, ఎక్కడా చెప్పలేదు. ఇది నిరంతరంగా కొనసాగే ప్రక్రియ. ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలుచేసే ప్రయత్నం చేస్తాము. లక్షకుటుంబాలకి ఇచ్చినా మా జీవితాలు ధన్యమయినట్లే అని భావిస్తున్నాము కాబట్టి, ఎక్కడా కూడా దానికి అవరోధం అన్నది లేకుండా అమలు చేస్తాము.

అలాగే మన రాష్ట్రంలో ఒక ఉత్తమమైన పారిశ్రామిక విధానానికి రూపకల్పన చేయడం జరిగింది. దాంట్లో ఎలాంటి అనుమానం లేదు. Aero-space Park గాని, Pharma City గాని, Film City గాని, Textile Park గాని, ITIR గాని ఇలాంటివి ఎన్నో ఉన్నాయి. మీకు తెలుసు మంత్రి కెటిఆర్ గారు ఏ విధంగా కష్టపడి పనిచేస్తున్నారో. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకువెళ్లాలన్నదే మా లక్ష్యం. ఇంతకు ముందు Nizam Sugar Factory గురించి చర్చించారు. అలాగే సిరిపూర్ కాగజ్‌నగర్ లో కూడా సమ్మె జరుగుతున్నది. ఆజం జాహి, ఈ BR Mills, Republic Forge, ఇలా చదువుతూ పోతే, మూతబడినవి ఒక వంద పరిశ్రమలు ఉంటాయి. వెనుక ఊర్లల్లో ఒక సామెత చెప్పే వారు. తాత సంపాదించిన ఆస్తిని ఖర్చుపెడుతూ, మనుమడు ఒక సెల్‌ఫోన్ కొనుక్కుని, కార్లలో తిరుగుతుంటాడు. తాత సంపాదించిన ఆస్తిని కరగబెట్టే ఆ మనవడిని అందరూ పనికిమాలిన వాడని అంటారు. అధ్యక్షా, ఎవరు పెట్టిన పరిశ్రమలు ఇవి? ఎవరు పెట్టారు Republic Forge company? ఎవరు పెట్టారు Nizam Sugar Factory? ఎవరు పెట్టిన్రు, ఆల్విన్ కంపెనీని? ఎవరు పెట్టారు ఈ BR Companyని? Yes. BHELని ఆనాడు మహనీయుడు జవహర్‌లాల్ నెహ్రూగారు Public Sector Industries బలంగా ఉండాలని, ఆ పరిశ్రమలు వస్తేనే లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని భావించి, తపనపడ్డ మహనీయుడు ఆయన. దాన్ని కాపాడింది శ్రీమతి ఇందిరా గాంధీగారు. కాని అమ్మింది ఎవరు? ఇప్పుడు నేను చెప్పినట్లుగా వాటిని అమ్ముకుని, బాగుపడ్డది ఎవరు? నేను అమ్మిన వారి పేర్లు చెప్పనక్కర లేదు. ఆ కంపెనీని అమ్మిననాడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి నాయకుడు నేను గనుక గవర్నమెంటుకి వస్తే, ఇందులో జరిగిన అక్రమాలపైన చర్చ పెట్టడమే కాకుండా, నా ప్రభుత్వం వస్తే, తప్పకుండా వాపసు తీసుకుంటుందని ప్రతిజ్ఞ చేసినటువంటి మహనీయుడు.

6.00 సా. జె.వి.రత్నాకర్‌రావు నేతృత్వంలో ఒక కమిటీ వేసిన మాట వాస్తవం. ఆ కమిటీ ఏమని రిపోర్టు ఇచ్చిందంటే – అక్రమాలు జరిగిన మాట వాస్తవం, చర్యలు చేపట్టాలి, ఈ కంపెనీని వాపసు తీసుకోవాలని రికమెండ్ చేసింది. నేను ఆరోజు ఫ్లోర్ లీడర్‌గా ఉన్నాను. మేము ప్రతిపక్ష హోదాలో మాట్లాడుతూ – అయ్యా ముఖ్యమంత్రిగారూ, మేము రిపోర్టు ఇచ్చాం కదా, ఎందుకు చర్యలు తీసుకోలేదు, చేతులు రాలేదా అని అడిగాం. ఇండస్ట్రీస్ మంత్రిగా ఆరోజు గౌరవనీయులు పెద్దిరెడ్డి గారున్నారు. ఆనాడు నిజామాబాదు జిల్లాలోని ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రైవేటు వారికి వెళ్ళిన తరువాత ఆ చెఱకు ధరను నిర్ణయించేటటువంటి ఆస్కారం లేకపోతే, మొట్ట మొదటిసారిగా పండించిన చెఱకును కాలబెట్టుకునే చరిత్ర ఎవరి హయాములో జరిగిందో అది అరికెల నర్సారెడ్డిగారు చెప్పాలి. కాల బెట్టుకున్న చరిత్ర వాస్తవమా కాదా చెప్పమనండి. చెఱకు పంటను కాలబెట్టుకున్నారు. పెద్దన్న పాత్ర పోషించింది నిజాం షుగర్ ఫ్యాక్టరీ. ఆ పెద్దన్న పాత్ర పోషించలేక, చెఱకు ధర నిర్ణయించలేక, ఈరోజు రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఆనాడే మేము అడిగాం. ఈరోజు ఆ చక్కెర ఫ్యాక్టరీ అలా పెట్టుకుని, రైతాంగానికి రూ.2,600 చెల్లించాలంటే, ఎంత ఇస్తాన్నారో నర్సారెడ్డిగారు చెప్పాలి. ప్రభుత్వం ఈ కంపెనీని కాపాడుకోవాలని, ఈ రైతాంగాన్ని కాపాడుకోవాలని చెప్పి, రూ.400ల డిఫరెన్సు అమౌంట్ ఏదైతే ఉందో, దానిని చెల్లించండి అని, మిగతా రూ.400లు మాకు సంబంధం లేక పోయినప్పటికీ మా రైతుల ప్రయోజనం కోసం ఇస్తామని చెప్పి, మొన్ననే జీవో ఇచ్చి పంపించాము. నిబంధనలు ఒప్పుకోకపోయినా, మా ఫైనాన్స్ డిపార్టుమెంటు వారు ఎలా ఇస్తారని మమ్మల్ని ప్రశ్నించినా కూడా మానవీయ కోణంలో ఇవ్వాలని చెప్పాం. గతంలో ఎట్టిజొన్నల

విషయంలో పదకొండున్నర కోట్ల రూపాయలు ఏవిధంగానైతే ఇచ్చు కున్నామో, అదేపద్ధతిలో ఈ జీ.వో. ఇచ్చి పంపించాము.

ఈరోజు సిర్పూర్ కాగజ్‌నగర్ పేపర్ మిల్లుకి సంబంధించి ఒక రాజకీయ నాయకుడు చాలా చాలా మాటలు మాట్లాడారు. అక్కడ హోం మంత్రి కార్మిక సంఘ నాయకుడు. హోంగార్డు కంటే పెద్ద, కానిస్టేబులు కంటే చిన్న అని ఆయనను పోలుస్తున్నారు. అధ్యక్షా, అదే హోం మంత్రిగారు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి, చర్చలు జరిపినప్పుడు నేను అక్కడ ఉన్నాను. ఆయన సుమారుగా వారితో 10సార్లు చర్చలు జరిపారు. సందర్భం వచ్చినప్పుడు ఏమేమి వెసు లుబాటులు కల్పించారో చెప్పాలి. సుమారు రూ.70కోట్లు ఋణా నికి తెలంగాణ ప్రభుత్వం రికమెండు చేసింది. రెండవ అంశం ఏమి టంటే, విద్యుత్ బకాయిలు అన్నీ తరువాత చెల్లిస్తామని చెప్పి ప్రభుత్వం మధ్యవర్తిత్వం వహించింది. మరొక అంశం సుమారు రూ.6 కోట్లను వెంటనే ఇవ్వాలని చెప్పి ఇచ్చేశాము. ఇక మరొకటి కలపకు సంబంధించి సుమారు 50 శాతం ధరకే ఇవ్వాలని నిర్ణయించాం. This is the commitment of the Telangana Government. ఇంత గొప్పగా నిర్వహిస్తున్న మా హోం మంత్రిని పట్టుకుని ఈ విధంగానేనా మాట్లాడేది, సంకుచిత భావాలతో సభ్యు లు ఏ విధంగా మాట్లాడుతున్నారో ఒకసారి ఆలోచించమని కోరు తున్నాను.

మీరందరూ ఎవరిని పట్టుకుని మాట్లాడుతున్నారు, ఎందుకు మాట్లాడుతున్నారు. విమర్శకోసమే విమర్శనా? కార్మిక వర్గంకోసం విమర్శనా? లేక పేదప్రజలకోసం విమర్శనా? ఆలోచన చేసుకో మని చెపుతున్నాను. ప్రతిపక్షసభ్యులు అనగానే కేవలం విమర్శించ డమే కాదు, ప్రతిపక్షం అధికార పార్టీకి ఏదైనా అంశం వారి దృష్టికి రాకపోతే, వారి చెంతకు చేరకపోతే ప్రజల పక్షాన నిలబడి దానిని గుర్తు చేసి, కొట్లాడే బాధ్యతను అప్పచెపితే, మీరు మంత్రులను అవమాన పరచే పద్ధతిలోను, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే పద్ధతిలో ఒక నీచ మైన పద్ధతిలో ఒక్కమాటలో చెప్పాలంటే – తెలంగాణ ప్రభుత్వం గొప్పగా నడవవద్దు, తెలంగాణ ప్రభుత్వానికి పేరు రావద్దు, తెలంగాణ ప్రభుత్వం కలలను కట్టబెట్టాలనే ఒక సంకుచితమైన ధోరణిలో ఈరోజు మాట్లాడుతున్న పార్టీ ఏదో, అసలు నాయకులు ఎవరో ఒకసారి గుండెల మీద చేయి వేసుకుని ఆలోచించమని తమ ద్వారా కోరుతున్నాను.

మనం ఎక్కడున్నాము? ఎవరి కోసం ఉన్నాం, ఏ గడ్డ మీద ఉన్నాం, ఎవరి బిడ్డలం మనం? ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉంది. అవన్నీ లేకుండానే మనసు ఒకచోట, మనువు ఒకచోట అనే పద్ధతిలో వ్యవహరించడం తగదని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఇవి ప్రజలు హర్షించరని కూడా మనవిచేస్తున్నాను. ఆనాడు ఉన్న ఉద్యమాల సందర్భం వేరు, ఈనాటి పరిస్థితి వేరు. ఈరోజు మనందరి సందర్భం అయిపోయిందేదో అయిపోయింది, రాజకీయాలను ప్రక్కన పెట్టండి. తెలంగాణ ప్రజల అభివృద్ధి అజెండాగా పనిచేసుకుందా మని ప్రజలు కోరుకుంటుంటే, దానికి సహకరించవలసింది పోయి, ప్రజాక్షేత్రంలో ఇటువంటి చిల్లర చేష్టలకు పాల్పడితే, చరిత్ర క్షమించదు అని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, వీటి గురించి చెప్పవలసినవి చాలా ఉన్నాయి కానీ, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాల గురించి చెపుతాను. కొన్ని విష యాల గురించి గతంలో చెప్పాము. అప్పుడు కేవలం మాటలే ఉండేవి. ఈనాడు అవి అమలయ్యాయి కాబట్టి అవి చెప్పాలని చెపుతున్నాను. తమకు తెలుసు. ఉద్యోగులకు ఇచ్చే ఫిట్‌మెంట్ ఇప్పటికే అమలవు తోంది. దీనిని మీరందరూ హర్షిస్తారని అనుకుంటున్నాను. ప్రభుత్వం యొక్క కోణం ఏమిటో మీకు తెలుసు. ప్రభుత్వం యొక్క ఉద్దేశం ఏమిటంటే, కడుపు నిండా అన్నం పెడితే, కష్టపడి పనిచేస్తారని అను కుంటాము. తమరు ఉద్యోగుల పక్షాన సకల జనుల సమ్మెకు నాయ కత్వం వహించారు. అందులో మీరు ఉన్నారు. అధ్యక్షా, ఆనాడు ఎంత కమిట్‌మెంటుతో పనిచేశామో, మరల వేరుగా చెప్పవలసిన అవ సరం లేదు. ఆనాడు అవసరమైతే తెలంగాణ అభివృద్ధి కోసం రెండు గంటలు ఎక్కువ పనిచేసి అయినా బంగారు తెలంగాణ నిర్మించు కుందామని ఉద్యోగులు చెప్పారు. వారిని అప్రతిష్టపాలు కాకుండా, ప్రజలు వారిని స్నేహంగా చూడడం కోసం వీరు మా వారు అనే పద్ధ తిలో ఉండాలని చెప్పి, 43 శాతం ఫిట్‌మెంటుతో ఈ రోజున టిఎ, డిఎలు కలిపి ఎంత అవుతుందో మీ అందరికీ తెలుసు. దీనిని ఇప్ప టికే అమలు చేశాం. అయితే, ఒకటి ఏమిటంటే, అందులో వారికి ఎరియర్స్ ఏవైతే ఉన్నాయో వాటికి సంబంధించి ఒక విషయం గుర్తు చేస్తున్నాను. అధ్యక్షా, గతంలో పిఆర్‌సిని ప్రాస్పెక్టివ్‌గా అమలు చేశారే తప్ప రెట్రాస్పెక్టివ్ అమలు చేయలేదు. కానీ చరిత్రలో మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం ఉదారంగా స్పందించి రెట్రాస్పెక్టివ్‌గా అమలుచేస్తామని చెప్పాము. ఆ అరియర్స్ ఎలా ఇవ్వా లనే దానిపై వాటిని జిపిఎఫ్‌లో కలపాలా, లేక బాండ్ల రూపంలో ఇవ్వాలా అనేది నిర్ధారించాలి. మొన్న మాకు(రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గానికి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో టిఆర్‌యస్ పార్టీ అభ్యర్థి ఓటమిని దృష్టిలో పెట్టుకుని) దెబ్బకొట్టింది కానీ, అరియర్స్‌కి సంబంధించి ఒక కమిటీని వేసి, దానిని కూడా తప్పకుండా నిర్ధారిస్తాని చెప్పి తమ ద్వారా మనవిచేస్తున్నాను.

అలాగే, విద్యార్థులకు సంబంధించి ఫీజు–రీయింబర్సుమెంటు పూర్తిగా చెల్లించాము. ఒక్క రూపాయి కూడా లేదు. ఒక్క నయా పైసా లేకుండా చెల్లించడం మరియు ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన ప్రాసెస్ కూడా మొదలయింది. వాటికి కూడా ఇబ్బందులు లేకుండా, మునుపటిలాగా డ్యూస్ ఉండే పద్ధతులు లేకుండా, ఖచ్చితంగా వాటిని మేము స్ట్రీమ్‌లైన్ చేసుకుని, అవి కూడా పూర్తిచేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

న్యాయవాదుల సంక్షేమం కోసం మేము సుమారు రూ.100కోట్లు చెక్కు ద్వారా తీసుకువెళ్ళి వారికి ఇస్తే, వారు మాకు సన్మానం కూడా చేశారు. మొట్టమొదటిసారిగా ఆ అడ్వకేట్ల పాత్రను మనం ఇక్కడ చర్చించుకుంటే చిన్నగా అవుతుంది. ఆరోజు పార్ల మెంటు గోడలను ముట్టుకుంటామని చెప్పి ఛాలెంజ్ చేసి పార్లమెంటు గోడను తాకి, తెలంగాణ చైతన్య బావుటాని ఎగురవేసిన మహనీయులు అడ్వకేట్లు. ఈరోజు మాలాంటి వారిని వెళ్ళనివ్వకపోతే, ఎవరూ వెళ్ళ లేని జాగాలలో కూడా నల్లకోట్లు వేసుకుని న్యాయవాదులు వెళ్ళి ఖబడ్దార్ అని చెప్పి, హెచ్చరించిన గొప్ప త్యాగధనులు. ఉస్మానియా క్యాంపస్‌లో విద్యార్థులను గొడ్డును కొడుతున్నట్లు కొడుతున్నప్పుడు మొట్టమొదటిసారిగా గేట్లను బ్రద్దలుకొట్టి ఉస్మానియా క్యాంపస్ విద్యా ర్థులకి అండగా నిలిచి, మీరు కొట్లాడండి, మేము విడుదల చేయిస్తా మని చెప్పి గొప్పగా నిలిచిన మహనీయులు వారందరూ. చాలా మంది మాకు అధికారం వచ్చింది, మేము మరచిపోతామని అను కున్నారు. కానీ, మేము ఎవరినీ మరచిపోలేదు. ఈరోజు ఆ అడ్వకే ట్లకు సుమారు రూ.100కోట్లు నిధి ఇచ్చి, వారిని మేము గుర్తుంచు కున్న చరిత్ర మాది.

అలాగే, మా జర్నలిస్టులకు సంబంధించి మీరు చూశారు. అన్న కె. యాదవరెడ్డి గారు ఇక్కడే ఉన్నారు. ఒకనాడు అధికార పార్టీ ఎంఎల్‌ఏలు వెడితే, కనికరిస్తామని అనుకున్నాము. ప్రతిపక్ష పార్టీ ఎం.ఎల్.ఏలు వెడితే, కనికరించరు కావచ్చని చెప్పి, అధికార పార్టీ ఎంఎల్‌ఏలు వెడితే, కనికరిస్తారని చెప్పి, రాత్రిపూట రోశయ్యగారి దగ్గ రకు వెళ్ళాము. మీకు ఐడియా ఉండే ఉంటుంది. ఆయనని ఏమని బ్రతిమిలాడామంటే, మాకు ఒక టెంట్ ఇవ్వండి, కనీసం ఉద్యమం చేసుకోనివ్వండి అని అన్నాము. వారు నక్సలైట్లు కాదు, చేతులలో తుపాకులు లేవు. వారి చేతుల్లో ఉన్నది కేవలం పుస్తకాలు, పెన్ను లు మాత్రమే. దయచేసి వారి గురించి ఆలోచన చేయమని చెప్పాము. నా వయసు మీ రాజకీయ అనుభవం అంత లేదు అని నేను పెద్దలను రిక్వెస్టు చేశాను. ఆయన దగ్గరకు అప్పుడు 34 మంది వరకూ వెళ్ళాము. కానీ, వారికి టెంటు ఇవ్వలేదు. ఆనాడు మా జర్నలిస్టుల మీద, ఈ మొత్తం ఉద్యమాన్ని రగిలిస్తున్న వాళ్ళు జర్నలిస్టులని చెప్పి వీరిని దెబ్బకొడితేనే ఉద్యమం ఆగుతుందని చెప్పి, ఉస్మానియా విశ్వ విద్యాలయం క్యాంపస్‌లో విద్యార్థులను, ఉద్యమకారులను కొట్టారు. చివరికి జర్నలిస్టుల యొక్క వాహనాలను తగులబెట్టి, వారిని చెప్ప రాని చోట్ల కొట్టి, వారందరిని హింసించిన సందర్భం అది. ఆరోజున విద్యుత్తును కూడా తీసేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో ఎంత దౌర్జన్యంగా, వారికి ఎంత నరకాన్ని చూపించారో మనమంతా కళ్లారా చూశాము కాబట్టి, తెలంగాణ ఉద్యమాన్ని వారు గుర్తించా లని, వారిని గౌరవించాలని, ఈ రోజున ప్రతి సంవత్సరం సుమారు రూ.10కోట్లు చొప్పున గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా వారి కార్యాలయానికి వెళ్ళి ఆ డబ్బులను ....

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : ప్రస్తుతం రోశయ్యగారు వేరే రాష్ట్రానికి గవర్నర్‌గా ఉన్నారు. అప్పుడు రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఉండవచ్చు. మరి ఆయనకి, ఈయనకి మధ్యలో ఏం జరిగిందో తెలియదు. కానీ,సభలో ఈరోజు ఆయన లేరు, ఇక్కడ ఉండి సమ ర్థించుకోలేని శ్రీ కె.రోశయ్యగారి పేరు తీసుకురావడం కరెక్టు కాదు, ఆ పదాన్ని రికార్డుల నుంచి తొలగించమని తమ ద్వారా డిమాండ్ చేస్తున్నాము.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఉద్యమ సమయంలో ఆనాడు ఉమ్మడి రాష్ట్రం ఉంది. ఈరోజున తెలంగాణ రాష్ట్రం ఉన్నది. ఇప్పుడు వేరు అయిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో అన్ని పక్షాల వారు సమర్థించారు. కేవలం మైనారిటి సెక్షన్ అంటే, not only muslims, minority sections were against formation of separate Telangana. Otherwise, 98% people were in favour of Telangana మనకు రాష్ట్రం వచ్చేసింది, సమిష్టిగా సాధించుకున్నాం. ప్రజలు కూడా మీకు అధికారం ఇచ్చారు, సంతోషం. అందులో ఏ మాత్రం సందేహం లేదు. నేననేది ఏమిటంటే, తెలంగాణ వచ్చిన తరువాత మన బాధ్యత పెరిగిపోయింది. మనం చేసిన కమిట్‌మెంట్లను నిలబెట్టుకోవలసి వచ్చింది. ఏ కోరికలు, ఏ ఆశలతోనైతే యువకులు, విద్యార్థులు, ఇతర ఉద్యోగస్తులంతా ఏ కోరికలు కోరి తెలంగాణ గురించి కలలు కన్నారో వాటిని సాకారం చేయడానికి మనందరం సమిష్టిగా కలిసి పనిచేయవలసిన అవసరం ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో కొన్ని మనం చేయగలుగుతాము, in spite of our best efforts కొన్ని చేయలేకపోతాము. అవి ఏం ఉన్నా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, నెలల తరబడి యువకుల యాజిటేషన్ జరిగి,లాఠీచార్జీలు కూడా జరిగాయి. వారిపైన రబ్బరు బులెట్లు కూడా ప్రయోగించడం

జరిగింది. ఇవన్నీ జరిగాయి. వాటి గురించి ఎవరూ ఏమీ మాట్లాడ లేదు. ఉద్యమం నడిచే కాలంలో అప్పటికే ప్రభుత్వంలో నేను కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉండి కూడా, నా కాంట్రిబ్యూషన్ తెలంగాణ అంశంలో ఏం ఉందో, ఏ రకంగా వ్యవహారం చేశానో ఛైర్మన్‌గా మీకు, ఈటల రాజేందర్ గారికి కూడా తెలుసు. కానీ, పాలకులు ఆంధ్రానాయకులు ఉన్నారు కనుక, ఆనాడు పక్షపాత వైఖరి చాలా ఉన్నది. అయితే, ఎవరు ఏం చేశారు అన్న వివరాలకు సంబంధించి మనం లోతుగా వెళ్ళదలచుకోలేదు. ఆ తరువాత తెలంగాణ వచ్చాక మాట్లాడాలన్నా ఇబ్బందికరమైన పరిస్థితి వస్తుంది. ఇప్పుడు ఆయన ఒక గవర్నరుగా ఉన్నారు. ఆనాడు ఏ సందర్భంలో ఏం జరిగిందో తెలి యదు. దయచేసి హౌజ్‌లో లేని వారి గురించి ద్రోహం చేశారు అనేది మాట్లాడవచ్చు కానీ మాట్లాడకూడదని ఏమీ లేదు. కానీ, ఒక పొజి షన్‌లో ఉన్న వ్యక్తి, ఆనాడు ఆయన అధికారంలో ఉన్నారు, ఈనాడు మీరు అధికారంలో ఉన్నారు. అడ్మినిస్ట్రేషన్ నడిపించేది మీ యొక్క గురుతరమైన బాధ్యతే. అందులో భాగంగానే కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ఆ రకంగా ఆ రోజు ఏం జరిగిందో, ఎలా జరిగిందో ఈ సభలో ఆ చర్చ సబబు అని నేను అనుకోను. దయచేసి దానిని వదిలివేయడం మంచిది.

శ్రీ ఈటెల రాజేందర్ః మేనిఫెస్టోను తీసుకొచ్చి గౌరవ సభ్యులు చూపించారు కాబట్టి, అందులో వ్రాసుకున్న అంశాలను అమలు చేశాం కాబట్టి చెపుతున్నాను. లేకపోతే, ఆ ప్రస్తావన రాకపోతుండేది. మీరు అమరవీరులను మరచిపోయారని అన్నారు. మీరందరూ అమర వీరుల సంఖ్య మరచిపోయారని అన్నారు కాబట్టి నేను ఆ అంశాలను ప్రస్తావించవలసి వచ్చింది. అంతేగాకుండా, 2, 3 సంఘటలను కూడా చెప్పారు. అవన్నీ ఉన్నాయి కాబట్టే నేను పై అంశాలను ప్రస్తావించవలసి వచ్చింది. నేను త్వరగానే ముగిస్తాను.

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న సందర్భంలో గతంలో పోరాటం చేసిన వారందరిని కూడా సముచితంగా గౌరవించు కుంటున్నాం. గుర్తించుకుంటున్నామనే మీ ద్వారా చెపుతున్నాను. ఆ ఫలాలు అందరికీ అందాలనే చెపుతున్నాను. ఈ ఫలాలు కేవలం టిఆర్ఎస్‌కిమాత్రమే కాదు, అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు పోతు న్నాము. అధ్యక్షా, ఆనాడు కళాకారులందరూ ధూం ధాం లు నిర్వహించి ఎలా చేశారో అందరికీ తెలుసు. అందరికీ సీనియర్ అసి స్టెంటు స్థాయిలో ఆర్డర్లు కూడా ఇవ్వడం జరిగింది. దాదాపు 500 మంది పై చిలుకు ఉద్యోగనియామకాల పేపర్లు కూడా తీసుకున్నారు. తెలంగాణ వస్తే ఏం వస్తుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒకపాట పాడే వాడు సీనియర్ అసిస్టెంటు అయ్యాడు. సుమారు రూ.35,000ల నుంచి రూ.40,000ల జీతం తీసుకునే ఉద్యోగస్థుడ య్యాడు. అది తెలంగాణ. తెలంగాణ వస్తే ఇవన్నీ వస్తాయి.

చేనేత కార్మికులకు కూడా మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగానే వారి ఋణాలను మాఫీ చేయడం జరిగింది. తమరికి తెలిసినట్లుగానే ఆటోలకు, ట్రాక్టర్లకు సంబంధించిన పన్ను మొత్తాన్ని మాఫీ చేస్తా మని చెప్పాము. గతంలో బడ్జెటు సమయంలో మాకు కొంత అను మానం ఉండేది. ఈరోజు అవన్నీ అమలుచేశాం కాబట్టి, అవన్నీ సంతోషంగా ఈనాడు చెప్పగలుగుతున్నాం. మీకన్నీ తెలిసి, బాగానే చేస్తున్నారంటే సంతోషం కానీ, మాకు మేము అనుకోలేం కదా! అందు కనే మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మీరు మంచోళ్ళే, మీ పాలన బాగుంది అని వేరే వాళ్ళు కితాబు ఇస్తే మాకు కొంత శక్తి వచ్చి, ఇంకా మంచిగా పనిచేసే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఆ రకంగా చెప్పే ప్రయత్నం చేస్తున్నాము తప్ప, మేము ఏదో గొప్ప చేస్తున్నట్లు, మేము ఏదో మా ఇంటికి వెళ్ళివచ్చినట్లు కాదు కానీ, తెలంగాణ రాష్ట్రంలోని ఫలాలన్నీ అన్ని వర్గాలకు అందించే ప్రయత్నం చేస్తున్నాం. అందులో భాగంగానే హైదరాబాదు పట్టణంలో ట్యాక్సులు కట్టలేక, యాక్సి డెంట్లను క్లైమ్ చేసుకునే పరిస్థితి లేకపోతోంది. ఒక సంవత్సరానికి సుమారు రూ.70కోట్లు పై చిలుకు ట్యాక్సులను రద్దుచేసి, ఆదు కున్న సందర్భాన్ని మరచిపోకూడదని ఈ సందర్భంగా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ విషయంలో ఈ రోజున ఎంత మార్పు వచ్చిందో మీరందరూ చూశారు. గతంలో పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడానికి వెడితే, పేపర్ మనల్ని తీసుకురమ్మని చెప్పేవారు.మనలాంటి వారు ఉద్యమాలలో అరెస్టు అయితే, బువ్వ పెట్టమంటే, బువ్వ ఎక్క డ సార్, ఆ పైసలు మా జేబులలోంచి పెట్టుకోవలసి వస్తోందనేవాళ్లు. ఇంకా ఎవరన్నా వస్తే, హోటల్లో బిల్లు కట్టవలసిన పరిస్థితి వచ్చేది. అంత దౌర్భాగ్య పరిస్థితిలో ఆ వ్యవస్థ నడిచింది. ఈరోజు మీరందరూ ఆ వ్యవస్థ బాగుపడినందుకు అభినందించాలి. ఈవిధంగా దేశంలో ఎక్కడా లేకపోవచ్చు. ప్రతినెలా రూ.25,000లు జీతంలాగా గ్రామీణ పోలీస్ స్టేషన్లకు, రూ.50,000లు జిల్లా అర్బన్ పోలీస్ స్టేషన్లకు, హైద రాబాదు లాంటి పట్టణ ప్రాంతాలలో రూ.75,000లు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిది. ఇంత మంచి చేస్తున్నప్పుడు అందరూ అభి నందించాలనే ప్రయత్నం చేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో బడ్జెటులో ఒక ఊహ ఉండేది. మీరంతా ఆనాడు కావచ్చులే అనుకున్నారు. కానీ, ఈనాడు అవన్నీ అమలు చేసుకున్నాం కాబట్టి, అవి చెప్పే ప్రయత్నం చేస్తున్నాము. గతంలో అధ్యక్షుల వాహనం వెడుతుంటే, ముందర ఒక డొక్కు జీపు ఉండేది.

ఎవరన్నా పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేసి ఫలానా ప్రాంతంలో గొడవ జరుగుతోందంటే, ఎక్కడో ఒక చోట ఆటో తీసుకుని, బలవంతంగా వారిని తీసుకువెళ్ళాలి. వారికి కిరాయి ఇచ్చేది కూడా లేదు. ఈరోజున బాజాప్తుగా ఇతర డిపార్టుమెంటుల వారు అయినా అనగా సిఐడి, ఎవరైనా కానివచ్చు, దాదాపుగా అన్ని పోలీసు ఠాణాలకు ఇన్నోవా వాహనాలు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతే వచ్చాయన్న విషయం ఎవరూ మరచిపోవద్దని చెపుతున్నాను. వారికి కూడా జీతాలు పెంచే ప్రయత్నం చేస్తున్నాం.

గతంలో ఏ వర్గాలయితే అవుట్‌సోర్సింగ్‌లోనూ, కాంట్రాక్టు పద్ధతిలోను పనిచేస్తున్నారో, అటువంటివారికి ఆరు నెలలకు ఒకసారి, సంవత్సరానికి ఒకసారి అన్నట్లుగా జీతాలు ఇచ్చేవారు. వారు తిరిగి తిరిగి బేజారెత్తిపోయారు. ఈ రోజు మా ఆర్థిక శాఖలో ఖచ్చితంగా వారికి కూడా ప్రభుత్వ ఉద్యోగులు ఏ విధంగా జీతాలు తీసుకుంటున్నారో, ప్రతినెలా వారికి జీతాలు ఇచ్చే పద్ధతికి శ్రీకారం చుట్టాలనే నిర్ణయం తీసుకున్నాము. ఈ విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేసే ప్రయత్నం చేస్తోంది. దయచేసి ఆ క్రమంలో పెట్టబడినటువంటి బడ్జెటు కాబట్టి, ఆ క్రమంలో వచ్చిన అప్రొప్రియేషన్ బిల్లు కాబట్టి, అన్ని పార్టీలవారికి మీ ద్వారా విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, మీరందరూ ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించే ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

6.20 సా. అధ్యక్షా, ఎస్సీ/ఎస్టీ ఉప ప్రణాళికకు రూ.8,089కోట్లు కేటాయించాము. దానిలో ఎస్సీల అభివృద్ధి కోసం రూ.3,600కోట్లు, మిగతా అన్నింటికి కలిపి రూ.4,483కోట్లు కేటాయించాము. పూల్ క్రింది వాడుకున్నవి కేవలం రూ.900కోట్లు మాత్రమే. మా ప్రభుత్వం మన రాష్ట్రం వెల్ఫేర్ రాష్ట్రమని చెప్పాము. కాబట్టి, వెల్ఫేర్‌కి ప్రాధాన్యత ఇస్తున్నాము. అందుకని, వారికి కేటాయించిన నిధులు ఏవైతే ఉన్నాయో, ఆ నిధులను మళ్లించే ప్రయత్నం ఎట్టి పరిస్థితిలో చేయమని చెప్పి తమరి ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

వారికి కేటాయించిన నిధుల్లో ఖర్చు కాబడకుండా మిగిలినటువంటి నిధులేవైతే ఉన్నాయో వాటిని carry forward చేయడమనేది ఏ పద్ధతిలో చేయాలనే విషయాన్ని తప్పకుండా ఆలోచన చేస్తాము. కానీ, ఒక్కటేమంటే వారికోసం కేటాయించినటువంటి నిధులను ఇంకా వేరే వాటి కోసం మళ్లించేటువంటి ఆలోచన మాత్రం మాకు లేదు. దీనిని ఇంకా కొంచెం streamline చేసుకునేటువంటి ప్రయత్నం మాత్రం చేస్తాము. దీని implications ఎలా ఉన్నాయనేది కొద్దిగా స్టడీ చేసుకొని ఇంకా కొంచెం మంచిగా అమలు చేసేటువంటి ప్రయత్నం చేస్తాము.

గౌరవ సభ్యులు శ్రీ కాటెపల్లి జనార్ధన రెడ్డి గారు ఉద్యోగులకు సంబంధించిన హెచ్‌ఆర్ఏ ని ఎనిమిది కిలో మీటర్ల వరకే పరిమితి చేశారు, కానీ ఇప్పుడు హైదరాబాద్ దాదాపుగా 30, 40కిలో మీటర్ల వరకు పెరిగిపోయింది కాబట్టి ప్రస్తుతమున్నటువంటి ఎనిమిది కిలో మీటర్ల పరిధిని పెంచాలని కోరారు. దానిమీద నేను ఇప్పటికిప్పుడు చెప్పలేను. కానీ, తప్పకుండా ఆ విషయాన్ని పరిశీలిస్తాము.

తెలంగాణ యూనివర్సిటీకి మొదటిసారి ఈమధ్యనే నిధులు కేటాయించడం జరిగింది. ఇప్పుడు ఈ బడ్జెట్‌లో విశ్వ విద్యాలయాలన్నింటికి రూ.100కోట్ల పైచిలుకే కేటాయించుకున్నాము. సమైక్య రాష్ట్రంలో కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయానికి రూ.120కోట్లు కేటాయించుకున్నారు, నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లిలో ఉన్నటువంటి తెలంగాణ విశ్వ విద్యాలయానికి తట్టెడు మట్టి కూడా పోయలేదు. కానీ ఈరోజు ఆ దౌర్భాగ్య పరిస్థితి అయితే లేదు కదా. అప్పుడు సొమ్ము మనది, సోకు వాళ్లది. ఇప్పుడు సొమ్ము మనదే, సోకు మనదే.

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, తెలంగాణ యూనివర్సిటీ రావడానికి ఆనాడున్న ప్రభుత్వం కృషి చేసింది, తెచ్చుకున్నాము. తరువాత క్యాబినెట్‌లో రెక్వెస్ట్ చేస్తే ఆ విశ్వ విద్యాలయానికి తెలంగాణ విశ్వ విద్యాలయం అనే పేరు కూడా పెట్టడం జరిగింది. ఒక్కసారి విద్యాశాఖ మంత్రి గారు మరియు ఆర్థిక శాఖా మంత్రి గారు ఆ విశ్వ విద్యాలయాన్ని పర్యటించి అక్కడున్న పరిస్థితిని బట్టి, పరిస్థితి దారుణంగా కూడా ఏమి లేదు, మేము కూడా అప్పుడు నిధులు కేటాయించాము. మంచి భవనాలు కూడా ఉన్నాయి. We have a large number of courses in our state than in the Yogi Vemana University, Kadapa. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది, తెలంగాణ విశ్వ విద్యాలయం అనే పేరు కూడా ఉంది గనుక, తొందరగా అభివృద్ధిలోకి రావాలనేది నా కోరిక. అందుకనే సభ్యులు అరికెల నర్సారెడ్డి గారు రూ.100కోట్లు నిధులు కేటాయించమని అడుగుతున్నారు. అలా కాకున్నా ముందు అధికారికంగా అక్కడ పర్యటించండి. సంబంధిత జిల్లా ప్రజాప్రతినిధులుగా మమ్మల్ని పిలిస్తే మేము కూడా అక్కడికి వస్తాము. ఆ విశ్వ విద్యాలయంలో దాదాపుగా 32కోర్సులు ఉన్నాయి. అక్కడి పరిస్థితులను గమనించాకనే నిధులు కేటాయించమని మీద్వారా గౌరవ ఆర్థికమంత్రి గారిని కోరుతున్నాను. కానీ, ఖచ్చితంగా నిధులు మాత్రం కేటాయించండి. ఆ ప్రాంతం చాలా ప్రతిష్టాత్మకమైన ప్రాంతం.

శ్రీ ఈటెల రాజేందర్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ జనాబ్ అల్తాఫ్ హైదర్ రజ్వీ గారు మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్

విషయాలు తెలపాలని కోరారు. దానిని ఏవిధంగా చేయాలనే దానికి ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ నివేదిక వచ్చిన తరువాత ఎలా నిర్ణయించాలనేది ఆలోచించాలి. కరీంనగర్‌లోని కూరగాయల మార్కెట్‌కు సంబంధించి గౌరవ సభ్యులు మాట్లాడం జరిగింది. మార్కెట్ దగ్గర కొంత స్థలం ఉంది, అది వక్ఫ్ ప్రాపర్టీనా, మున్సిపల్ ప్రాపర్టీనా అనే విషయమై కోర్టులో కేసు నడుస్తుంది. మసీదును ఆనుకొని చుట్టుప్రక్కలా కూరగాయల దుకాణాలే ఉంటాయి. అక్కడ ఎవరికి వారే కూరగాయలు గంపలో పెట్టుకొని అమ్ముకునే స్థలం వరకే వారు occupy చేసుకోవడం జరిగింది. కొంతమంది అక్కడ గదుల్లాగా ఏర్పాటు చేసుకొని, అందులో టి.వీ.లు కూడా పెట్టుకోవడం జరిగింది.

అక్కడున్నటువంటి మిగతా కొంతమంది కూరగాయలు అమ్ముకునే వారు అయ్యా ఇక్కడ స్థలం కూరగాయలు అమ్ముకునేందుకు ఉందా? గదులు నిర్మించుకొని అందులో టి.వీ.లు పెట్టుకునేందుకు ఉందా? అని ప్రభుత్వానికి complaint చేయడం జరిగినట్లుంది. దాంతో ఆ స్థలమంతా clean చేయడం జరిగింది. ప్రస్తుతం అక్కడ అన్ని వర్గాలకు చెందిన వారు కూరగాయలు అమ్ముకుంటున్నారు. వారి అనుమానం ఏమంటే, ఎవరివైతే దుకాణాలు కూలగొట్టడం జరిగిందో, మళ్లీ మాకు దుకాణాలు వస్తయో, రావో అనే అనుమానపడుతున్నారు. అందరికీ కూడా అక్కడ కూరగాయలు అమ్ముకునేందుకు accommodation కల్పిస్తాము. అదేవిధంగా అక్కడున్నటువంటి స్థలం విషయంలో కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందో దానిని అమలు చేసే ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు మీద్వారా మనవిచేస్తున్నాను.

తలసరి ఆదాయ ధృవీకరణ పత్రాల విషయంలో కూడా ఆ సమస్యకు సంబంధించిన వివరాలు తెలుసుకొని తప్పకుండా ఆ సమస్యని పరిష్కారం చేస్తాము. ప్రాపర్టీ ట్యాక్స్ విషయం ఇప్పటికే శాసనసభలో చర్చకు వచ్చింది. మేము కూడా ఆ విషయంపై చర్చించుకున్నాము. తప్పకుండా ఆ విషయాన్ని కూడా పరిష్కరిస్తాము. బడ్జెట్ నిధుల్లో కేవలం రూ.50వేల కోట్ల వరకే ప్రభుత్వం ఖర్చు పెట్టిందని కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. రూ.50వేల కోట్లే కాదు, రూ.65వేల కోట్లు ఖర్చయ్యాయి. కేవలం పది నెలల బడ్జెట్ మాత్రమే అయినప్పటికీ, ఇంతటి సంక్లిష్టమైనటువంటి పరిస్థితుల్లో కూడా రూ.65వేల కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఫైల్ నెం.620 పెండింగ్‌లో ఉన్నటువంటి విషయం గానీ, మసీదుల రిపేర్ల గురించి కూడా ప్రస్తావించడం జరిగింది. ఇలాంటి విషయాల్ని తప్పకుండా పరిష్కరిస్తాము.

నాకు తెలిసి ఈసారి మైనారిటీలకు పెట్టినటువంటి ఇంత పెద్ద బడ్జెట్, ఇంతకుముందు ఎప్పుడూ కేటాయించలేదు. దాదాపుగా రూ.1105కోట్లు కేటాయించుకోవడం జరిగింది.

SRI SYED ALTAF HYDER RAZVI: Mr. Chairman, Sir, first of all I am thankful to you for giving me this opportunity. It is an order given by the Hon'ble Court. I will hand it over to you. It is not my copy. Special budget has been given to the minorities. I am thankful to the Government. Especially at our request, you have put it in green channel. Earlier schemes were being delayed in their implementation. Now for the sanction of schemes and their budget, there is a green channel. We are thankful to you for this system. As far as this particular thing is concerned, I request the Government kindly that this High Court order should be implemented and in spite of this order, simply going on demolishing every thing, it does not look good. Regarding green channel, I request the Hon'ble Minister to kindly come out with a Government Order.

Thank you Sir. آپ نے اقلیتوں کو بجٹ دیا،

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, తప్పకుండా ఆ విషయం పరిశీలిస్తాము. అమర వీరుల సంఖ్య విషయంలో ఎవరికేమి differences లేవు. గౌరవ ప్రతిపక్షనాయకులు ఎలా అనుకున్నారో, ప్రభుత్వం కూడా అలానే అనుకుంటుంది. దాదాపుగా గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినటువంటి శవ యాత్రలన్నింటికీ హాజరు కావడం జరిగింది. శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి వారికి డబ్బులు పంచుకోలేదు. ఈ సమావేశాలు పూర్తయిన తరువాత రేపు రాబోయే 29వ తేదీ నాడు కరీంనగర్‌లో పంచుకుంటున్నాము. పంచిన తరువాత కూడా ఎవరెవరికైతే రాలేదో వాటన్నింటిని కూడా పరిశీలన చేసుకొని చూస్తాము. పేపర్‌కి రానివి కొన్ని, FIR నమోదు కానివి కూడా కొన్ని ఉన్నాయి. అదికూడా ఇందులో తప్పించుకోవాలనో, నిరాకరించాలనో, డబ్బులు మిగిల్చుకోవాలనో భావన మాకు లేదు. 1969 అమర వీరులు మొదలుకొని, ఈదఫా అమరవీరులైన చివరి అమరవీరుడి వరకు, అందరికందరికీ ఇప్పించే బాధ్యత ప్రభుత్వానిదే అని మనవిచేస్తున్నాను.

నిరుద్యోగుల సమస్యల గురించి గౌరవ సభ్యులు మరీ, మరీ ప్రస్తావించడం జరిగింది. మీ ఉద్యోగాలైతే చూసుకున్నారు గానీ,

నిరుద్యోగుల సంగతి పట్టించుకోవడం లేదని మాట్లాడినప్పుడు ఎంత బాధనిపిస్తుందంటే, కొంత ఇబ్బందిగా కూడా feel అయ్యాము.

మా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న తరువాత కేవలం రెండు నెలల కాలంలోనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ప్రతి కార్యాలయంలో కూడా ఘర్షణ జరిగిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో కూడా తెలంగాణ ఉద్యోగులు అక్కడున్నటువంటి గది తాళం గుంజుకొని కూర్చున్న విషయం అందరికీ తెలిసిందే. ఏ శాఖలు కూడా ఇంకా పూర్తిగా విభజించబడలేదు. కాకపోయినా మనం intervene అయిపోయి, టిపిఎస్‌సి ని ఏర్పాటు చేసుకొని, దాని విధివిధానాలను రూపొందించుకోవడం జరిగింది. మూడు శాఖల్లో ఉద్యోగుల భర్తీకై నోటిఫికేషన్ గురించి సంఖ్యను పంపించడం జరిగింది. పోలీసు శాఖలో Police Recruitment Board చేస్తుంది. దానిలో 3200ఉద్యోగాల భర్తీ గురించి పంపించడం జరిగింది. గ్రామీణ నీటి సరఫరా శాఖలో కూడా కొన్ని ఉద్యోగాల భర్తీ కొరకై కొంత సంఖ్యను పంపించడం జరిగింది. సింగరేణిలో కూడా దాదాపుగా 5000 ఉద్యోగాల భర్తీకి పంపించడం జరిగింది. అంటే ఇప్పటికే ప్రాసెస్ మొదలైంది. ప్రభుత్వం ఏర్పడిన మరునాటి నుండే ఉస్మానియా విశ్వ విద్యాలయంలో టెంటులేయించి ఇబ్బంది పెట్టడం తగునా అని అడుగుతున్నాను నేను. ఒకసారి ఆలోచించమని, ఆత్మవిమర్శ చేసుకోమని అడుగుతున్నాను. మేము ఎక్కడ settle అయితిమి, ఎక్కడ అధికారులు వచ్చే, ఎక్కడ విభజించబడిందని అడుగుతున్నాను ప్రతిపక్ష సభ్యులని. ఏ విషబీజాలైతే ఉస్మానియా విశ్వ విద్యాలయాల్లోని విద్యార్థుల్లో నింపారో, ఏ విద్యార్థులనైతే రెచ్చగొట్టే ప్రయత్నం చేశారో, టిపిఎస్‌సి ఛైర్మన్ గారిది, నాలాంటి వారిది, గౌరవ ముఖ్యమంత్రి లాంటి దిష్టిబొమ్మలు ఏవైతే తగులబెట్టించారో ఆ విషయాన్ని గౌరవ ప్రతిపక్ష సభ్యుల అంతరాత్మకు ఒదిలిపెడుతాను.

అధ్యక్షా, ఉస్మానియా విశ్వ విద్యాలయ విద్యార్థుల జీవితాలతో పెనవేసుకున్న వారిమి మేము. వారికి నాకున్న సంబంధం చెబితే దుఃఖం వస్తుంది అధ్యక్షా. విద్యార్థులు జైలుకు వెళ్లారు. జైలుకు వెళితే ఒక్కొక్కరి మీద దాదాపు 150కేసులు పెట్టారు. రూ.18లక్షలు చెల్లిస్తేనే వారికి బెయిలు వస్తుంది. ఆనాడు ఉద్యమ నాయకుడిగా గౌరవనీయులు శ్రీ చంద్రశేఖర్ రావు గారు ఏదైనా ఉపాయం చేయాలి గదా తమ్మి అని చెబితే కోర్టుకు వెళ్లడం జరిగింది. అప్పటికే బెయిళ్ల రూపంలో కోట్ల రూపాయల్లో చెల్లించడం జరిగింది. ఈ సమస్యని ఎలా పరిష్కారం చేద్దామని, అడ్వకేట్ల దగ్గరికి వెళ్లడం జరిగింది. వందమంది అడ్వకేట్లని కోర్టుకు తీసుకుపోవడం జరిగింది. నేను ఆవేళ కోర్టు హాలులో ఉన్నాను. ఎక్కడినుండి తెస్తారు. ఈ రూ.18లక్షలు మావాళ్లు కట్టద్దు, జైళ్ల నుండి బయటకు రావద్దా? సమైక్య రాష్ట్రంలో ఇంత దుర్మార్గం ఉంటుందా అని చెప్పి, నిలదీశింది నేను.

అధ్యక్షా, జడ్జిగారు నన్ను చూపించుకుంటూ ఈటల రాజేందర్ గారే రెచ్చగొడుతున్నారని మాట్లాడడం జరిగింది. అయినా బయపడలేదు. కోర్టులో ఆ జడ్జిగారు గనుక ఏదైనా ఆదేశిస్తే నేను ఎక్కడికి పోవాలి అధ్యక్షా, జైలుకే కదా అధ్యక్షా. వెనువెంటనే అదేరోజు బెయిలు అమౌంటు రూ.18లక్షల నుండి లక్షా ఎనభై వేలకు తగ్గించడం జరిగింది. అప్పటికే పదమూడు రోజుల నుండి జైల్లో ఉంటూ, మమ్మల్ని విడుదల చేసుకొని తీసుకపోరా అని నాలుగు రోజుల నుండి విద్యార్థులు జైల్లోనే నిరాహార దీక్ష చేస్తున్నారు. తక్షణమే నా చుట్టూ ఉన్నటువంటి పది మంది ఉంగరాలు తీసుకొని పోయి తెలిసినటువంటి మార్వాడి దగ్గర కుదువపెట్టి లక్షా ఎనభైవేల రూపాయలు తీసుకొని పోయి బెయిల్‌తో వారిని విడిపించడం జరిగింది. విద్యార్థులకు, నాకున్న సంబంధం గా సంబంధం కదా. లాఠీలు ఝుళిపించినప్పుడు ఎవరు పోయారు? రబ్బరు బల్లెట్లు పేలినప్పుడు ఎవరు పోయారు? వారితోపాటు జైళ్లకు ఎవరు వెళ్లారు. ఎవరిమీద కేసులు పెట్టబడ్డాయి? Yes, మేమే కదా. నాకూ, వాళ్లకున్న అనుబంధం గది. కానీ, వాళ్లచేత ఈరోజు దిష్టిబొమ్మలు తగులబెట్టే పరిస్థితి తీసుకువస్తే ఎంత బాధనిపిస్తుందనేది అర్థం చేసుకోమని వేడుకుంటున్నాను. ఆ చేతుల్తో, ఆ మనషులతో దిష్టిబొమ్మలు కాలపెట్టే ప్రయత్నం చేయకండి. రాజకీయాలు చేసే ప్రయత్నం చేయకండి.

నేను ఈరోజు అడుగుతున్నాను. వందకు వంద శాతం, ఈరోజు సన్న బియ్యాన్ని ఎలా అయితే అమలు చేసుకున్నామో, ఎట్లైతే పింఛన్లు అమలు చేసుకున్నామో, ఎట్లైతే జర్నలిస్టులను గౌరవించుకున్నామో, ఎట్లైతే అడ్వకేట్లను గౌరవించుకున్నామో, అదేవిధంగా నిరుద్యోగ బిడ్డలకు కూడా ఉద్యోగాలిచ్చే జిమ్మేదార్ కూడా తెలంగాణ ప్రభుత్వానిదనే విషయం మరచిపోకూడదు. ఈరోజు వాళ్లు రెచ్చిపోవచ్చు, ఈరోజు మా దిష్టిబొమ్మలు తగుల బెడుతుండొచ్చు. ఏనాటికైనా హృదయమున్న వారు వీరే, మనవాళ్లు గివీల్లే అనే పద్ధతి లోపట, హృదయాలు దోచుకునే పద్ధతి ప్రాక్టీసులోనే చేస్తాము తప్ప, మాటల్లో చేయమని చెప్పి సభ ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

తప్పకుండా 2015-16వ సంవత్సరానికి గాను, టిపిఎస్‌సి ఉద్యోగాల నియామకం తప్పకుండా చేస్తామనే విషయాన్ని, ఆ బాధ్యత

తెలంగాణ ప్రభుత్వం మరవదని తెలియజేస్తున్నాను. మా ఉద్యోగాలు మాకే అనే పద్ధతిలో మా ట్యాగ్‌లైన్‌లో ఎలా అయితే వ్రాసుకున్నామో ఆ విధంగా తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు ఇస్తామని, ఆ బాధ్యత తెలంగాణ ప్రభుత్వం మరవదని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. నైపుణ్యాల అభివృద్ధి కొరకై నిధుల కొరత ఉండద్దనే విషయాన్ని మా అధికారులతో చర్చించుకోవడం జరిగింది. Employment Generation అనేది ప్రభుత్వ పరంగా ఐదు శాతం కూడా ఉండదు. 90 నుండి 95 శాతం వరకు ఉద్యోగాలు దుబాయ్‌కి వెళ్లి గానీ, ప్రైవేటు పరిశ్రమల్లో పని చేసి గానీ చేసుకుంటున్నారు. అందుకనే మన వారికి communication skills లేవని, భాష రాదని, గ్రామాల్లోనుండి మా ఎల్లన్న కొడుకో, మల్లన్న కొడుకో వస్తడు. వాళ్లు టై కట్టకపోవచ్చు, ఇంగ్లీషు రాకపోవచ్చు. అలాంటివారికి కనీసం నైపుణ్యాల అభివృద్ధి పెంచాలనే ఆలోచన ఉంది. ఖచ్చితంగా ఈరోజు న్యాక్ ఆధ్వర్యంలో గానీ, సిజిజి లాంటి సంస్థలతోటి నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణను ఇప్పిస్తాము. ఇప్పటికే సిజిజిలో, న్యాక్‌లో మొదటి బ్యాచ్‌లు మొదలయ్యాయి. వారికి శిక్షణను ఇవ్వడమే కాకుండా వారిని ప్రోత్సహించాలని రూ.5వేల నుండి రూ.10వేల వరకు గౌరవ వేతనంగా శిక్షణను పొందుతున్న సందర్భంలో జీతం కూడా ఇవ్వాలని నిర్ణయించుకున్నాము. అందుకని వీటన్నింటి విషయంలో బాధ్యత మరచిపోయి లేమని తెలియజేస్తున్నాను.

ఒక్క మాటలో చెప్పాలంటే, ఉద్యమాల్లో పనిచేసిన వారిమి కాబట్టి, మేము ఆరోజు వేలెత్తిపెట్టి చూపించాము కాబట్టి, మళ్లీ వేరే పార్టీలు గానీ, సంస్థలు గానీ మావైపు వేలెత్తి పెట్టి చూపించకుండా ఉండే పద్ధతిలో ఆ sensitivity తో, ఆ నిబద్ధతతో, ఆ commitment తో, ఆ conviction తో పని చేయాలని అనుకుంటున్నాము. కాబట్టి తప్పకుండా వచ్చే సంవత్సరం నాటికి ఇదే సభలో ఇది అమలు చేసిన తరువాతనే నేనే మళ్లీ మాట్లాడుతానని తెలియజేస్తూ, ఈరోజు అప్రాప్రియేషన్ బిల్లుని పాస్ చేయడానికి సభ్యులందరు యునానిమస్‌గా మద్దతు తెలపాలని కోరుతూ, తమరికి ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ విషయంలో గత ప్రభుత్వాలు ఏమి చేశాయో చేశాయి. కానీ, ఈరోజు మీరు ఏమి చేయబోతున్నారంటే, వారి చెప్పులోనే మీరు కాలేయబోతున్నారా అనేది నేనడుగుతున్నాను. ఏ ప్రభుత్వమైతే ఫలానా వారికి కట్టబెడుతున్నారని తెలంగాణ రాష్ట్రసమితి నాయకులు అన్నారో ఆ ప్రైవేటు వ్యక్తిని తీసి 95 యాక్టు చేసి ఆయనకు రూ.300కోట్లు ఇవ్వబోతున్నారు. ఇది వాస్తవమా? కాదా? ఆయనకు రూ.300కోట్లు ఎందుకిస్తున్నారు? ఆయన తప్పు చేశారని అన్నారు కాబట్టి ఆయనకు punishment క్రింద పెనాల్టీ వేయాల్సింది పోయి, మళ్లీ మీరు ఆయనకు డబ్బులిచ్చి, 95 యాక్టు చేసి రైతులని ముంచుతారా మీరు? ఇది కరెక్ట్ కాదు. ఆ ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. కానీ, మీరు ఆ యాజమాన్యానికి డబ్బులు ఇస్తే మాత్రం బాగుండదు. కాబట్టి దానిమీద క్లారిఫికేషన్ ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, దానిమీద తెలంగాణ ప్రభుత్వానికి బాధ్యత ఉంది. ఖచ్చితంగా ఆ సమస్యను పరిష్కరించుకునే బాధ్యత ప్రభుత్వానిదే అని తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: The question is:

"That the Telangana Appropriation (No.1) Bill, 2015 be taken into consideration".

(Pause)

**CLAUSES 2, 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR. CHAIRMAN: There are no amendments to the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House: The Question is:

"That there are no amendments to the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title and they do stand part of the Bill"

(Pause)

Motion was carried and the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI EATALA RAJENDER, (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

"That the Telangana Appropriation Bill, 2015 (No.1 of 2015)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Appropriation Bill, 2015 (No.1 of 2015)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**THE TELANGANA APPROPRIATION (NO.2) BILL, 2015**

MR. CHAIRMAN: The question is:

"That the Telangana Appropriation (No.2) Bill, 2015 be taken into consideration".

(Pause)